RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 144 మంగళవారం, సెప్టెంబర్ 23 2025, పేజీలు - 8 వెల : 3/-




## తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ అభివృద్ధిపై

# సీఎం రేవంత్ స్పెషల్ ఫోకస్



**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి(సోమవారం) వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు అధికారులు. ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సీఎంకు వివరించారు అధికారులు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. కోర్ అర్బన్ రీజియన్‌లో వీధుల ఆధునీకరణ, సుందరీకరణ చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు ముఖ్యమంత్రి. విద్యుత్ సబ్ స్టేషన్ల అప్ గ్రేడేషన్‌తో పాటు, విచ్చల విడిగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను స్ట్రీమ్ లైన్ చేసి రీ-లొకేట్ చేయాలని దిశానిర్దేశం చేశారు సీఎం. మంచినీటి, మురు గునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## మూడు విడతల్లో బిహార్

# అసెంబ్లీ ఎన్నికలు



**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించే ఆలోచనలో ఎన్నికల కమిషన్ ఉన్నట్టు సమాచారం. ఈనెల 28న ఛట్‌పూజ ముగిసిన అనంతరం ఎన్నికలు నిర్వహించనుందని, నవంబర్ 5 నుంచి 15వ తేదీ వరకూ మూడు విడతల్లో ఎన్నికలు జరుగవచ్చని కథనాలు వెలువడుతున్నాయి. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22వ తేదీతో ముగియనుంది. దీంతో ఈ గడువుకు ముందే ఎన్నికల ప్రక్రియ ఈసీ పూర్తి చేయాల్సి ఉంది. ఎన్నికల సన్నాహకాలు, తుది ఓటర్ల జాబితాపై సమీక్ష కోసం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వచ్చే వారంలో బిహార్‌లో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 30న ఓటర్ల తుది జాబితాను ఈసీ ప్రచురించనుంది. కాగా, ఎన్నికల కమిషన్ ఇటీవలే పూర్తి చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై బిహార్‌లో రాజకీయ వేడి రగిలింది. రివిజన్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది ఓటర్లను ఈసీ తొలగించింది. నిజమైన ఓటర్లను తొలగించేందుకే ఈసీ ఈ చర్య చేపట్టిందని విపక్ష 'ఇండియా' కూటమి తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 30న ప్రచురితమయ్యే తుది ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలు జరిగినట్టు గుర్తించినా మొత్తం ప్రక్రియనే రద్దు చేస్తామని సుప్రీంకోర్టు గత వారంలో హెచ్చరించింది. 2020లోనూ మూడు దశల్లో పోలింగ్‌బిహార్ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతల్లో జరగడం కొత్త కాదు. 2020లోనూ మూడు విడతలుగా పోలింగ్ నిర్వహించారు. అక్టోబర్ 28న 71 సీట్లకు పోలింగ్ జరుగగా, నవంబర్ 3న 94 నియోజకవర్గాల్లోనూ, నవంబర్ 7న 78 నియోజకవర్గాల్లోనూ పోలింగ్ జరిగింది. నవంబర్ 10న ఫలితాలు ప్రకటించారు. 2015లో ఐదు విడతలుగా ఎన్నికలు జరిగాయి .రెండు కూటముల మధ్యే పోటీఈఏడాది కూడా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ ఎన్డీయే, 'ఇండియా' కూటముల మధ్యే ఉంది. ఎన్డీయేలో బీజేపీ, జనతాదళ్ (యునైటెడ్), లోక్ జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) భాగస్వాములుగా ఉన్నాయి. విపక్ష కూటమిలో రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్, వామపక్షాలు ఉన్నాయి.


## హైదరాబాద్‌లో కుండపోత వాన.



**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తున్నది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడుతున్నది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, పంజాగుట్ట, ఖైరతాబాద్, ఎస్‌ఆర్‌నగర్, అమీర్‌పేట, ఎర్రగడ్డ, బోరబండ, సనత్‌నగర్, యూసఫ్‌గూడ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తున్నది. బీఎన్‌రెడ్డినగర్, నానక్‌రామ్‌గూడతో పాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. భారీగా కురిసిన వర్షాలతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులుపడ్డారు. రోడ్లపై భారీగా భారీగా నిలువడంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పలుచోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

## దేశవ్యాప్తంగా జీఎస్టీ సేవింగ్ ఫెస్టివల్

# మొదలైంది



**న్యూ ఢిల్లీ :** జీఎస్టీ సేవింగ్ ఫెస్టివల్‌పై ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. జీఎస్టీ సంస్కరణలు ప్రస్తుతం వాటి ప్రభావాన్ని చూపిస్తున్నాయని.. దేశవ్యాప్తంగా 'జీఎస్టీ సేవింగ్ ఫెస్టివల్' ప్రారంభమైందని ప్రధానమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ సంస్కరణలు ప్రజల పొదుపును పెంచుతాయని. సమాజంలోని ప్రతి విభాగానికి ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలు వృద్ధి, పెట్టుబడులను పెంచుతాయని.. ప్రతి రాష్ట్రం, పురోగతిని వేగవంతం చేస్తాయన్నారు. జీఎస్టీ సంస్కరణలు వ్యవస్థను సరళీకృతం చేశాయని, పన్ను రేట్లను తగ్గించాయని.. పొదుపుకు దారితీస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దారితీస్తాయని ఆశాభావంస్వావలంబన భారతదేశం లక్ష్యం వైపు పురోగతిని నొక్కి చెప్పారు. జీఎస్టీ సంస్కరణలు స్థానిక తయారీని బలోపేతం చేస్తాయని తెలిపారు. దుకాణదా రులు 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను విక్రయించాలని.. కప్పుడు ఎవరూ ఊహించని సెలా సొరంగం ఇప్పుడు సాకారమైంది. కప్పుడు ఎవరూ ఊహించని సెలా సొరంగం ఇప్పుడు సాకారమైంది. ఇది అరుణాచల్ ప్రదేశ్‌కు గర్వకారణమైన గుర్తింపు. హెూలోంగి విమానాశ్రయంలో కొత్త టెర్మినల్? నిర్మించాం. అందువల్ల నేరుగా ఇక్కడి నుంచి నేరుగా ఢిల్లీకి విమాన సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. దీని వల్ల విద్యార్థులు, పర్యాటకుల ప్రయాణం ఎంతో సులభతరం అయ్యింది. అంతేకాదు రైతులు తమ ఉత్పత్తులను పెద్ద మార్కెట్లకు తరలించ డానికి ఇది ఎంతో సహాయపడు తుంది" అని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ అందుకే పట్టించుకోలేదు అరుణాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు కేవలం 2 లోక్?సభ స్థానాలు మాత్రమే ఉన్నాయి. అందుకే ఈ ప్రాంతాన్ని కాంగ్రెస్ పట్టించుకోలేదని మోదీ ఆరోపించారు. "2014లో మేము అధికారంలోకి వచ్చాక, దేశాన్ని కాంగ్రెస్ మనస్తత్వం నుంచి విముక్తి చేయాలని నేను సంకల్పించాను. ఏ రాష్ట్రంలోనైనా సరే ఓట్లు లేదా సీట్ల సంఖ్య అనేది మా ప్రభుత్వానికి ముఖ్యంకాదు. దేశంగా మాకు ఫస్ మా ఏకైక మంత్రం 'నాగరిక్? దేవో భవ' (పౌరుడే మాకు దేవుడు)" అని మోదీ అన్నారు' మీరు ఏది కొన్నా స్వదేశీ.. మీరు ఏది అమ్మినా స్వదేశీ' అని గర్వంగా చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరిశ్రమ, తయారీని ప్రోత్సహించాలని.. పెట్టుబడి వాతావరణాన్ని మెరుగుపరచాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

## వారి జోలికొస్తే మాడి

# మసైపోతావ్



**మేడ్చల్ , సెప్టెంబర్ 22:** హైడ్రా అధికారుల కు దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయ కుల ఆక్రమణలు తొలగించాలని బీజేపీ మల్కా జిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేంద ర్‌సవాల్ విసిరారు. హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమా డవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఏమో కానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళ్లు కూల్చారని ధ్వజమెత్తారు ఎంపీ ఈటల రాజేందర్. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామా రంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను కూలగొట్టింది హైడ్రా. కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను (సోమవారం) పరామర్శించారు ఈటల రాజేందర్. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటున్నారని చెప్పుకొచ్చారు. గుట్టలు, పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు రూ. 5 వేలకు ఎకరం ఉన్న దగ్గరి నుంచి వీరు ఇక్కడ ఉంటున్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారని చెప్పుకొచ్చారు ఎంపీ ఈటల రాజేందర్. కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేసి కాళ్లు, చేతులు పోగొట్టుకొని మరీ పేదలు ఇక్కడ బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 గజాల గుడిసెల్లో ఉండే వారి మీదనా హైడ్రా ప్రతాపమని హెచ్చరించారు. దేశం ఇంకో దేశం మీద దాడి చేసినట్లుగా.. దొంగ దెబ్బ తీసినట్లు.. పదుల సంఖ్యలో జేసీబీలు పెట్టి ఆదివారం వచ్చి పేదల ఇళ్లను కూలగొట్టారని ఫైర్ అయ్యారు. ఇళ్లను కూలగొట్టడంతో నిన్న రాత్రి అంతా ఆ పిల్లలతో వర్షంలోనే తడుస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు స్తంభాలు కూలగొట్టి, కరెంటు లేకుండా, తాగడానికి నీళ్లు లేకుండా చేశారని మండిపడ్డారు. ఇక్కడి పేదల దీనాస్థితి చూసైనా కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించాలని హితవు పలికారు. బ్రోకర్లను ఉరి తీయండి, అరెస్ట్ చేయండి.. కానీ 40 ఏళ్ల నుంచి ఇక్కడ ఉంటున్న పేదల ఇళ్లను కూలగొట్టి ఆడబిడ్డలకు బతుకమ్మ సంబరాలు లేకుండా చేసి వారి కన్నీటిని చూశారనిధ్వజమెత్తారుఎంపీ ఈటల రాజేందర్.

## సింగరేణి కార్మికులకు డబుల్ ధమాకా దీపావళికి మరో బోనస్.



**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ఒక్కో సింగరేణి కార్మికుడికి దసరా కానుకగా రూ. 1,95,610 ప్రకటించిన విషయం తెలిసిందే. సింగరేణి నుంచి రూ. 2360 కోట్ల లాభంలో 34 శాతం సింగరేణి కార్మికులకు పంచాలని ప్రకటించింది. ఈ నేపథ్యంలో (సోమవారం) సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికుల పాత్రను ఎవరూ మరువలేరని పేర్కొన్నారు. రాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర పోషించారని గుర్తు చేశారు. అది తాము ఎప్పుడూ మర్చిపోమని తెలిపారు. రాష్ట్ర ఆదాయంలో సింగరేణిది కీలక పాత్ర..తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో సింగరేణి కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అందుకోసమే లాభాల్లో వాటా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. రూ. 2360 కోట్ల లాభాలు కార్మికులకు ఇవ్వడానికి కేటాయింపు చేశామని చెప్పారు. కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5500 ఇవ్వాలని నిర్ణయం ప్రాంతంలో రెండు గనులు ప్రైవేట్ సంస్థలకు అప్పగించారని చెప్పుకొచ్చారు. ప్రైవేట్ సంస్థలకు ఇచ్చిన గనులను కూడా తిరిగి సింగరేణికి ఇచ్చే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సీఎం అన్నారు. దీపావళికి మరో బోనస్..సింగరేణి కార్మికులకు దీపావళికి మరో బోనస్ ప్రకటిస్తామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణిని తీర్చి దిద్దుకోవాలని ఆయన సూచించారు. సింగరేణికి విద్యుత్ సంస్థలు, విద్యుత్ సంస్థలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన క్రాస్ సబ్సిడీ పెండింగ్ ఉందని గుర్తు చేశారు. ఈ బకాయిలు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. వయబిలిటీ గ్యాప్ ఫండ్‌ను వచ్చే ఐదేళ్లు కూడా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## గాజులరామారంలో

# హైడ్రా కూల్చివేత



**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** పేదల ఇళ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం నాడే ఎందుకు కూల్చివేస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ) ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో హైకోర్టు సెలవు దినాల్లో కూల్చివేతలు చేయవద్దని స్పష్టంగా చెప్పిందని గుర్తుచేశారు. అయినప్పటికీ గాజులరామారంలో కోర్టు సెలవు రోజు చూసుకొని మరీ పేదల ఇళ్లను కూల్చివేశారని ఫైర్ అయ్యారు. గాజులరామారంలో ఇళ్లు కూల్చివేశారని.రేపు జూబ్లీహిల్స్‌లోని బోరబండ బస్తీకీ రేవంత్ రెడ్డి హైడ్రాతో వస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే, మన ఇళ్లు కూలగొట్టమని కాంగ్రెస్ బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త సర్దార్ ఇంటిని కూల్చివేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ కూలగొట్టిన ఆ ఇంటిని మళ్లీ కట్టించి ఇచ్చే బాధ్యత తనది అంటూ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సినిమా అయిపోయిందని.. రెండు సంవత్సరాల్లో చేసిందేమీ లేదని విమర్శించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి సోదరుడితోపాటు మంత్రులు పొంగులేటి, వివేక్ వంటి వారు ప్రభుత్వ స్థలాల్లో, చెరువుల పై ఇళ్లు కట్టినా వాటిని కూల్చివేయలేదంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## జీఎస్‌టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్



**అమరావతి, సెప్టెంబర్ 22 :** జీఎస్‌టీ సంస్కరణలతో మేడిన్ ఇండియా మరింత బలోపేతం అవుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బలమైన, సమతుల్యమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని ఉద్ఘాటించారు. జీఎస్‌టీ సంస్కరణలతో ఏపీ ప్రజలకు రూ.8వేల కోట్ల లాభం వస్తుందని తెలిపారు. స్వదేశీ, మేకిన్ ఇండియా ప్రచారం మరింత ఊపందుకోవాలని సూచించారు. (సోమవారం) జీఎస్‌టీ సంస్కరణలపై ఏపీ అసెంబ్లీలో మాట్లాడారు సీఎం చంద్రబాబు.గృహోపయోగ వస్తువుల వినియోగం బాగా పెరుగుతోందని చెప్పుకొచ్చారు. దేశీయ ఉత్పత్తులు కొనాలని.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని దిశానిర్దేశం చేశారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్‌టీ ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. నాలుగు వారాల్లో జీఎస్‌టీపై 65 సమావేశాలు ఏపీలో నిర్వహిస్తామని వెల్లడించారు. స్వర్ణాంధ్ర దిశగా ముందుకెళ్లేందుకు జీఎస్‌టీ సంస్కరణలు దోహదం చేస్తాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# రాజీవ్ పార్క్ అభివృద్ధి కి 3 కోట్ల నిధులు మంజూరు చేయించిన జగ్గారెడ్డి, నిర్మల

**- కన్సల్టెన్సీ, డిజైన్ అండ్ ఆర్కిటెక్ట్ ప్రతినిధులతో కలిసి రాజీవ్ పార్క్ ను పరిశీలించిన జగ్గారెడ్డి, నిర్మల దంపతులు**

**- పదేళ్ల పాటు సౌకర్యాలు లేకుండా నిరుపయోగంగా ఉన్న రాజీవ్ పార్క్ ను నెల రోజుల్లో అన్ని సౌకర్యాలతో సంగారెడ్డి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలి**

**- అక్టోబర్ 25 కల్లా రాజీవ్ పార్క్ లో పనులు పూర్తి కావాలి వచ్చే నెలలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మళ్లీ రాజీవ్ పార్క్ ప్రారంభోత్సవం**









**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** పట్టణంలోని రాజీవ్ పార్క్ ను అన్ని హంగులతో సుందరీకరించి త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. సోమవారం రాజీవ్ పార్క్ ను టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల, డిజైన్ అండ్ ఆర్కిటెక్ట్, కన్సల్టేషన్ ప్రతినిధులతో పరిశీలించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ... 2004 సంవత్సరంలో ఎమ్మెల్యే అయిన తర్వాత 2005లో బొబ్బిలి కుంట ను ఆనుకొని ఉన్న స్థలంలో రాజీవ్ పార్కును ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. నాటి ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి రోశయ్య కిరణ్ కుమార్ రెడ్డిల హయాంలో పార్క్ పనులు పూర్తయినట్లు తెలిపారు. సమైక్య రాష్ట్రంలో పదేళ్లపాటు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు సైతం మ్యూజికల్ ఫౌంటెంట్ చిల్డ్రన్ పార్క్ ప్లే ఏరియా వసతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక 2014 నుంచి 2018 వరకు పార్కు నిర్వహణ కుంటుపడుతూ వచ్చిందన్నారు. పార్క్ నిర్వాహణపై స్థానికులు ఫిర్యాదులు చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేకపోవడం, తాను కూడా ఎమ్మెల్యేగా లేకపోవడంతో అభివృద్ధికి దూరమైందన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఓటమి తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తిరిగి నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి మార్గం వేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరిగేందుకు ప్రోటోకాల్ ఉండాలి అని తలచిన సీఎం రేవంత్ రెడ్డి తన భార్య నిర్మలకు కార్పొరేషన్ పదవిని ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఇక ఈ మధ్యకాలంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ అండ్ కమిషనర్ శ్రీదేవిని కలిసి పార్క్ అభివృద్ధి విషయాలు చర్చించినట్లు తెలిపారు. రాజీవ్ పార్క్ సుందరీ కర్ణకు 15 కోట్ల రూపాయల ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిందన్నారు. తక్షణ పనుల నిమిత్తం మూడు కోట్లు ఇస్తానని హామీ ఇవ్వడంతో తగ్గట్టుగా ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లు తెలిపారు. దీంతో మంజూరైన మూడు కోట్లతో కన్సల్టెంట్ ఆర్కిటెక్ట్ తదితర అభివృద్ధి పనులను ప్రతినిధులకు సూచించడం జరిగిందన్నారు. పార్కులో పెరిగిన పిచ్చి గడ్డిని తొలగించి ల్యాండ్ స్కేప్ పనులు చేపట్టాలని సూచించారు. ఉన్న చెట్లను తొలగించకుండా పనులు నిర్వహించాలన్నారు. కొత్త గ్రాస్ చిల్డ్రన్ పార్క్ లేటెస్ట్ సౌకర్యాలను కల్పించేలా చూడాలన్నారు. నేలపై టైల్స్ కాకుండా మందంగా ఉన్న తాండూర్ బండలు వేసి షో కోసం కాకుండా మన్నిక ఉండేలా చూడాలన్నారు. ఇక లైటింగ్ కూడా షో కోసం కాకుండా నాణ్యమైన వాటిని ఏర్పాటు చేయాలన్నారు. పార్కులో అధిక వెలుతురు ఉండేలా హైమాస్టలైట్లు దగ్గరగా ఏర్పాటు చేసేలా సూచించారు. మరి ముఖ్యంగా హై వోల్టేజ్ ఉన్న లైట్ లనే వాడాలన్నారు. ఇక వర్షం నీరు పార్కులో నిలవకుండా వెంటనే బయటకు వెళ్లేలా పరిష్కారం మార్గాలను చూడాలన్నారు. చిల్డ్రన్ పార్క్ లో ఒక ఫీట్ మేర ఫైన్ సౌండ్ ఏర్పాటు చేయాలన్నారు. ఎంట్రన్స్ వద్ద రౌండ్ ఫౌంటెన్ ఉండాలని అవి కూడా మన్నికైనవే అధునాతనమైన లైటింగ్ తో ఏర్పాటు చేయాలని ప్రతినిధులకు జగ్గారెడ్డి సూచించారు. మ్యూజికల్ ఫౌంటెన్ సైతం ఇప్పుడున్న లేటెస్ట్ డిజైన్ వాడాలన్నారు. పురుషులు మహిళలకు వేరువేరుగా ఆరు వాష్రూమ్లను ఏర్పాటు చేయాలన్నారు. రాజు పార్కు చుట్టూ 10 ఫీట్ల మేరకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పార్కుకు కొత్త ఆర్చి ఏర్పాటు చేయాలన్నారు. జిమ్ పరికరాలను సైతం ఏర్పాటు చేయాలని పేర్మినెంట్గా ఉండేలా చూడాలన్నారు. వాచ్ మెన్ రూమ్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. పార్క్ లో సేన తీరేందుకు లేటెస్ట్ స్టోన్ పెంచ్ అమర్చాలన్నారు. కొత్తగా 160 కె.వి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఎలక్ట్రిసిటీ అధికారులకు సూచించారు. అక్టోబర్ నెలలో పార్క్ సుందరీకరణ పనులను పూర్తి చేసి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఇదే నెలలో 25వ తేదీన నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు పార్కు నిర్వహణ అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపాదికన రాత్రింబవళ్లు పూర్తిచేసేలా చూడాలన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు మంత్రులు దామోదర రాజనర్సింహ ఇన్చార్జి మంత్రి వివేకలు హాజరవు తారన్నారు. రాజీవ్ పార్క్ అందుబాటులో లేకపోవడంతో సరైన సౌకర్యాలు లేక నిర్వహణకు దూరమైం దన్నారు. ప్రజలకు అన్ని సౌకర్యాలతో పార్కును అందుబాటులోకి తెస్తామన్నారు. పిల్లలు ఉత్సాహంగా పార్కులో ఉండేలా పార్కులో ఫౌంటెన్ సాయంత్రం 5 గంటల నుంచి 10 గంటల వరకు వర్క్ మోడ్లో ఉండేలా చూడాలన్నారు. పాత మ్యూజికల్ ఫౌంటెన్ స్థాన ంలో కొత్త దానిని ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 30న ఆర్కిటెక్ట్ డిజైన్ ఫైనల్ చేసేందుకు హైదరాబాద్లో కన్సల్టెంట్ కార్యాలయంలో సమావేశం కావాలని నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా శాఖల ప్రతినిధులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్నం మాణిక్యం జన్మదిన సందర్భంగా ఘనంగా అన్నదాన కార్యక్రమం











**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్నం మాణిక్యం జన్మదిన సందర్భంగాఅన్నదానం,పండ్ల పంపిణీ,కేక్ కటింగ్ కార్యక్రమాలు.అన్నం పరబ్రహ్మ స్వరూపం, దేవుడు అందరినీ ఒకేలాగా పుట్టించలేదు కానీ ఆకలిని మాత్రం ఒకే విధంగా పుట్టించాడు. ఆకలి అన్నవారికి మనం పట్టెడన్నం పెడదాము వారి అలసిన కన్నుల్లో ఆనందాన్ని చూద్దాం అంటూపట్నం మాణిక్యం ఫౌండేషన్ గత కొన్ని సంవత్సరాలుగా అన్నదానం చేస్తూనే ఉంది. ఈరోజు శ్రీ పట్నం మాణిక్యం డిసిసిబి వైస్ చైర్మన్ ఉమ్మడి మెదక్ జిల్లా జన్మదిన సందర్భంగా సంగారెడ్డి పట్టణం ప్రభుత్వాసుపత్రిలోని వందలాదిమందికి అన్నదానం, పండ్ల పంపిణీ చేసి తమ ప్రియతమ నాయకునికి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సంగారెడ్డి నియోజకవర్గం పిఎంకె యువసేన నాయకులు. ఈ కార్యక్రమంలోని టిఆర్ఎస్ నాయకులు,పిఎంకెయువసేననాయకులుభారీఎత్తున పాల్గొన్నారు

# సదాశివపేట బసవేశ్వర మందిరంలో తెలంగాణ సాంప్రదాయ మైనటువంటి బతుకమ్మ సంబరాలు వీరశైవ లింగాయత్





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణములులోని బసవేశ్వర మందిరంలో తెలంగాణ సాంప్రదాయమైనటువంటి బతుకమ్మ సంబరాలను వీరశైవ లింగాయత్ మహిళా విభాగం ఎడ్ల బజార్ మహిళల చే ఘనంగా నిర్వహించారు జిల్లా కార్యనిర్వాహక మహిళ అధ్యక్షురాలు అనిశెట్టి అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఎంగిలి బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభించామని తెలిపారు, ఎంతో భక్తి శ్రద్ధలతో పూలతో ఈ వేడుకలు నిర్వహించామన్నారు ప్రభుత్వం కూడా మహిళల పట్ల ఉన్న గౌరవంతో బతుకమ్మను పండుగను మన రాష్ట్రపండుగ చేయడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు ప్రతిరోజు పువ్వులు దేవునికి పెట్టి పూజించే వాళ్ళము కానీ ఈ బతుకమ్మ రోజున పూలకే పూజించడం జరుగుతుందని తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు అన్నపూర్ణ స్వాతి సంధ్య రమ శోభ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# చందిప్ప గ్రామంలో వెలిసిన మరకత శివలింగానికి పూజలు నిర్వహించిన సినీ నటుడు నారా రోహిత్.





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడైన స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు మాజీ ఎమ్మెల్యే కుమారుడు సినీ నటుడు నారా రోహిత్ శంకర్ పల్లి మండలం చెందిప్ప గ్రామంలో వెలసిన మరకత శివలింగానికి ప్రత్యేక, అభిషేకాలు నిర్వహించారు. ఆదివారం అమావాస్య కావడంతో హీరో నారా రోహిత్ ఆ రాత్రి శివాలయంలోని నిద్రపోయారు. ఉదయం 4 గంటలకు ఆలయంలోనే స్నానాలు ముగించుకొని, బ్రహ్మ ముహూర్తంలో మరకత శివలింగానికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ, ప్రమోద్ నారా రోహిత్ ను శాలువాతో సత్కరించి మరకత మరకత శివలింగం ఫోటోను అందించారు.

# ఘనంగా ప్రారంభమైన నవరాత్రి వేడుకలు



**కూకట్ పల్లీ సెప్టెంబర్ 22 ( వాస్తవ తెలంగాణ )** విజయదశమి మహోత్సవం మొదటి రోజున బాలా త్రిపుర సుందరిగా అమ్మవారు అవతారం గా నిలిచారు . ఈ బాలా త్రిపుర సుందరిగా అమ్మవారి చిన్నపిల్లలందరినీ కూడా కాపాడబడాలని మన ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి వారి ధర్మపత్ని కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి ,లీడర్ శ్రీ కొలన్ నరసింహారెడ్డి ధర్మపత్ని పద్మమ్మ నిజాంపేట్ లో వెలసినటువంటి పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు బాల పాశుపతి చండీ హెూమంలో పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట గ్రామం దిన దిన ప్రభాద్వనమై ఉండాలని ఆయన ఈ యొక్క ఆరాధనలో పాల్గొని చక్కనిదైనటువంటి ఆరాధనలో పాల్గొని అమ్మని వేడుకొన్నారు ప్రజలందరూ కూడా వేలాదిగా పాల్గొన్నారు. ఓ పక్కన ప్రసాదాలతో మంగళ తోరణాలతో మంగళ వాయిద్యాలతో అమ్మవారి యొక్క విజయదశమి మహోత్సవం అంగరంగ వైభోపితంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి , మాజీ కార్పొరేటర్ మేకల వెంకటేష్ వారి ధర్మపత్ని లక్ష్మి గ,బొర్రా అశోక్ ,కొలన్ మాణిక్ రెడ్డి ,పంగా శ్రీనివాసరావు మరియు నిజాంపేట్ గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య.



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప రెడ్డి గూడాలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది. స్థానిక సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప రెడ్డి గూడ లో నివాసం ఉంటున్న కుమ్మరి దశరథ్(38) కొన్ని రోజుల నుండి మద్యానికి బానిసై, రోజు భార్య, కుటుంబ సభ్యులతో గొడవపడేవాడని తెలిపారు. ఇదే క్రమంలో శనివారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో బాగా మద్యం సేవించి ఇంటికి రాగా భార్య పిల్లలు డాక్టర్ మద్యం తాగవద్దన్నారు కదా, మళ్లీ ఎందుకు తాగుతున్నారని అడగడంతో అందరితో గొడవపడి పక్క గదిలోకి వెళ్లి తలుపులు వేసుకొని భార్య చీరలతో ఉరివేసుకొని మృతి చెందాడని తెలిపారు, కుటుంబ సభ్యులు వెంటనే వెళ్లి చూసే సరికే మృతిచెంది ఉన్నాడని చెప్పారు. శవానికి చేవెళ్లలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించామని తెలిపారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ చెప్పారు.

# అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరుగా తాళ్ళపల్లి శివ కుమార్



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ**మేడ్చల్ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది తాళ్లపల్లి శివకుమార్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులయ్యారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల ోని సీనియర్ సివిల్ కోర్టు, అందుకు సమానమైన కేడర్ ఉన్న ఇతర కోర్టులకు న్యాయవాది తాళ్లపల్లి శివ కుమార్ ను. అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరుగా, ప్రభుత్వం తరపున సివిల్ కేసులను పరిశీలించడానికి నియమిస్తూ ఆ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా న్యాయవాది శివకుమార్ సన్నిహితులు, స్నేహితు లు మేడ్చల్ పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు.

# శంకర్‌పల్లి యువతి బారాది లావణ్యకు బి.ఈ.ఎస్.టి ఇన్నోవేషన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**ఆంధ్రప్రదేశ్ లోని భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ వారు శంకర్‌పల్లి పట్టణానికి చెందిన బారాది లావణ్యకు సోమవారం హైదరాబాద్ లో డాక్టరేట్ అందజేసింది. గణిత శాస్త్రంలో ఆమె సమర్పించిన ఫినైట్ ఎలిమెంట్ అనాలిసిస్ ఆఫ్ కన్వెక్టివ్ హీట్ అండ్ మాస్ ట్రాన్ ఫర్ ఆఫ్ కాపర్ ఆక్సైడ్ – వాటర్ నానోఫ్లూయిడ్ త్రూ ఛానెల్స్ విత్ గ్రూవ్ అనే పరిశోధనాత్మక గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించారు. ప్రస్తుతం ఆమె బేగంపేటలో సెంట్. ఫ్రాన్సిస్ డిగ్రీ అండ్ పీజీ ఉమెన్స్ కాలేజీలో గణిత శాస్త్ర లెక్చరర్ గా విధులు నిర్వర్తిస్తుండగా బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు సోషల్ మీడియాశుభాకాంక్షలు తెలిపారు.

# రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.

**- శంకర్ పల్లి మండల పశు వైద్యాధికారి ఎల్. మానస రెడ్డి.**





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని శంకర్ పల్లి మండలం పశువైద్యాధికారి ఎల్. మానసారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొత్తగూడ గ్రామంలో సత్యసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత పునరుత్పత్తి పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో 37 ఆవులకు, 21 గేదెలకు గర్భకోశ చికిత్సలు, అధిక పాల దిగుబడికి సంబంధించిన చికిత్సలు నిర్వహించామని తెలిపారు. 42 దూడలకు, 45 మేకలకు నక్కల నివారణ మందులు పంపిణీ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి ట్రస్ట్ డాక్టర్. రామన్న, పశు వైద్య సిబ్బంది రాజ్యలక్ష్మి, భరత్ రైతులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ పండుగ ప్రారంభం.

**- రెవెన్యూ, సర్వే, ల్యాండ్ రికార్డుల శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా**
**- తొమ్మిది రోజుల ఉత్సవాలు భక్తి, శ్రద్ధల తో కొనసాగాలి.**
**- బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు ... జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య .**





**సంగారెడ్డి, వాస్తవ తెలంగాణ న్యూస్:**మహిళలందరూ బతుకమ్మను ఆడి, పాడి గౌరమ్మను పూజించడం ఈ పండుగ ప్రత్యేకత అని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాంప్రదాయ ఉత్సవం బతుకమ్మ పండుగను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ప్రారంభించారు. మొదటి రోజు ఉత్సవాలను రెవెన్యూ, సర్వే, ల్యాండ్ రికార్డుల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా సబ్ కలెక్టర్ ఉమా హారతి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజారాణి, కలెక్టరేట్ విభాగాల మహిళా అధికారులతో కలిసి కలెక్టర్ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భముగా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా, ప్రత్యేకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ పండుగ ను గ్రామాలు ,పట్టణాలలో మహిళలు , ఆనందంగా జరుపుకునే పూల పండుగ అని అన్నారు . మహిళలు సాంప్రదాయ గా పూలతో అలంకరించిన బతుకమ్మను గౌరమ్మ కు అర్పిస్తూ కొలుస్తారు. ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో మహిళలు పూలతో అలంకరించిన బతుకమ్మను ఉత్సా హంతో ఆడుతూ పాటలతో పూజిస్తారు. ఈ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక గుర్తుగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. తొమ్మిది రోజుల పాటు దైవభక్తి, ఆనందోత్సాహంతో పండుగను జరుపుకోవాలని, అందరూ సంతోషంగా ఈ ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కలెక్టర్ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారి ఐనెస్ , పి డి ఐ సి డి ఎస్ , రెవెన్యూ , సర్వే ల్యాండ్ రికార్డ్ శాఖ,కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు

# .ప్రభుత్వ ఆసుపత్రి ముందు కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి ముందు కాంట్రాక్ట్ కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించి, పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ, కార్మికులకు వెట్టి చాకిరీ ఆరోపించారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# స్థానికులను రోడ్డున పడేసి కూల్చివేత పనులు చేస్తే ముందు జె సి పి కి నేనే అడ్డం పడతా

**- మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**





**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో ఆదివారం రోజు హైడ్రా అధికారులు చేపట్టిన కూల్చివేతలను మాజీ ఎమ్మెల్సీ కవిత తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మొదటగా బడా బాబుల ఇండ్లను కూల్చివేయాలని అన్నారు. ఈ మేరకు ఆమె సోమవారం గాజుల రామారం, బాలయ్యబస్తీ, గాలీపోచమ్మ బస్తీలలో ఉన్న సర్వే నంబర్లు 307, 329/1, 342 పరిధిలో హైడ్రా కూల్చివేతలను చేపట్టిన ప్రాంతాలను స్థానిక నాయకులు బాధిత ప్రజలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వానికి పెద్దవాళ్లు చేసిన కబ్జాలు, ఆక్రమణలు కనపడవా? కేవలం పేదల ఇండ్ల మీదకు వచ్చి కూల్చడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి దమ్ముంటే కనుక బడాబాబులు చేసిన కబ్జాలు, అక్రమ నిర్మాణాలను ముందుగా కూల్చాలని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు హైడ్రా సిబ్బంది అక్రమ నిర్మాణాలను సరి అయింది కాదన్నారు. కూల్చివేతలతో నివాసాలు, తమ షెడ్లు కోల్పోయి బాధపడుతున్న వారిని మాజీ ఎమ్మెల్సీ కవిత సోమవారం నాడు పరామర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై ఆమె తీవ్ర విమర్శలు చేశారు.గాజుల రామారం బస్తీలో పేదల ఇళ్లను కూల్చివేయడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కవిత విమర్శించారు. పేదల ఇళ్లను కూల్చడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారింది ఆరోపించారు. పండగ రోజుల్లో ఈ ప్రభుత్వం పేదల జీవితాల్లో చీకట్లు నింపుతోంది ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలపై ఇలాంటి చర్యలు సరికాదన్నారు. అమాయక ప్రజల ఇండ్లను కూల్చి, వారిని రోడ్డున పడేస్తున్నారని ఆవేదన చెందారు. కోర్టు ఉత్తర్వులు అమలు చేయకుండా, శనివారం, ఆదివారం వంటి వారాల్లో హైడ్రా అధికారులు కూల్చివేతలు జరపడాన్ని కూడా కవిత తీవ్రంగా విమర్శించారు . తెలంగాణ ప్రభుత్వం కోర్టు ఆదేశాలను పరిగణలోకి తీసుకోకుండా తమ ఇష్టరీతిన పేదల ఇళ్ళను కూల్చుతోందని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే ముందుగా అరికెపూడి గాంధీ కబ్జా చేసిన 12 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవాలని కవిత సవాల్ విసిరారు. ముందస్తు సూచనలు, నోటీసులు లేకుండా కూల్చివేతలు చేపట్టడం సరికాదన్నారు. పేదలను, చిన్న పిల్లలను కూడా బయటకు పంపి వారి ఇళ్ళను కూల్చడం హేయమైన చర్యగా అభివర్ణించారు. నిరుపేదలకు ప్రత్యామ్నాయంగా ఇండ్లు కట్టించి ఇచ్చిన తరువాతే ఈ నిర్మాణాలను కూల్చాలని కవిత డిమాండ్ చేశారు. వారికి వసతి ఏర్పాట్లు చేయకుండా అక్రమ నిర్మాణాలు తొలగించడం సరికాదన్నారు. ప్రభుత్వం నిరుపేదలకు కట్టించి ఇస్తామంటున్న డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చాక మాత్రమే, వారి షెడ్లు, నిర్మాణాలను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. లేదంటే, పేదల పక్షాన నిలిచి తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని కవిత హెచ్చరించారు.

# నాగారం మున్సిపాలిటీ లో వరద ముంపు సమస్యపై మహిళల రాస్తారోకో

**- 22 కాలనీల మహిళలు రోడ్డెక్కి నిరసన**







**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగారం, మున్సిపాలిటీ నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 22 కాలనీల ప్రజలు వరద ముంపు సమస్యతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి వర్షాకాలంలో తమ నివాస ప్రాంతాలు నీట మునిగిపోతుండటంతో, బహిరంగ రహదారులు కాలువలుగా మారుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, సోమవారం ఉదయం పెద్ద సంఖ్యలో మహిళలు కలిసి నాగారం మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. మురికి నీటికి శాశ్వత పరిష్కారంగా మెయిన్ రోడ్డు వెంబడి పక్కా మురికి కాల్వ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకోలో బీఎంఆర్ కాలనీ, సాయి రత్న కాలనీ, ఎస్ఎల్ఎన్ కాలనీ, తివారి ఎంక్లేవ్, అరవింద నగర్ కాలనీ, మనీ ఎంక్లేవ్, వీఆర్ నగర్ కాలనీ, సాయి సంజీవ్ నగర్, బిపిసి, బీబీసీ కాలనీ తదితర కాలనీల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ప్రాంతాల్లో వరదనీరు ఇళ్లలోకి ప్రవేశించడం, రోడ్లు గుంతలు కావడం వంటి సమస్యలు కొన్ని ఏళ్లుగా కొనసాగుతున్నాయని, మున్సిపాలిటీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. ప్రముఖ నినాదాలతో రోడ్డుపై దిగి తమ నిరసన వ్యక్తం చేసిన మహిళలు,అధికారుల నిర్లక్ష్యం వల్ల తమ పిల్లలు స్కూళ్లకు వెళ్లలేకపోతున్నారని, వృద్ధులు బయటకు రావలేని పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ఆ తరువాత పోలీసులు వచ్చి మహిళలతో మాట్లాడి రాస్తారోకోను ముగింపునకు తీసుకువచ్చారు. సమస్యపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని మహిళలు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు.

# నిరాశ్రయులైన ప్రజలకు న్యాయం జరిగేల కృషి చేస్తా

**- మాజీ ఎమ్మెల్యే కూన - శ్రీశైలం గౌడ్**





**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**
గాజులరామారం డివిజన్ పరిధిలో ఆదివారం రోజు ఉదయం హైడ్రా అధికారులు చేపట్టిన కూల్చి వేతలతో పలు కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. తమ బాధను తెలియజేసేందుకు బాధితులు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ను ఆశ్రయించారు. బాధితుల పరిస్థితిని దగ్గరగా పరిశీలించిన ఆయన, వెంటనే స్పందిస్తూ వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ,గత బిఆర్ఎస్ పాలనలో పేదల భూములు రక్షించాల్సిన బదులు భూ కబ్జాదారులకు వెన్నుదన్నుగా నిలిచారని విమర్శించారు. 2004 నుంచి 2014 వరకు పోలీస్ హౌసింగ్ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఈ ప్రాంతమంతా పచ్చదనంతో నిండిపోయి ఉండేదని, కానీ 2014 నుంచి 2023 వరకు బిఆర్ఎస్ పాలనలో విస్తృతంగా కబ్జాలు జరిగాయని స్పష్టం చేశారు. ఆ సమయంలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పేదల కోసం పనిచేయకుండా కబ్జాదారుల కోసం మాత్రమే పనిచేశారని ఆరోపించారు. కింది నుంచి కబ్జాదారులతో చేతులు కలిపి నిరుపేదలను మోసం చేశారని విమర్శించారు. ఇప్పుడున్న ప్రభుత్వం హైడ్రాను తెచ్చింది ప్రజలను ఇబ్బందులకు గురి చేసేందుకు కాదని, అసలు భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకునేందుకు మాత్రమే తెచ్చిందని పేర్కొన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ సహాయ సహకారాలతో"దొంగ పట్టాలు సృష్టించి పేదలకు భూములను అమ్మిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు" అని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో మేడ్చల్-మల్కాజ్గిరి ఎంపీగా ఉన్న కాలంలో ఈ ప్రాంత పరిస్థితులు దగ్గరుండి వీక్షించిన అనుభవం ఉందన్నారు. తప్పకుండా పేద ప్రజలను మోసం చేసి ప్రభుత్వ భూమిని అమ్మిన భూ కబ్జాదారులపై తప్పకుండా చర్యలు తీసుకుంటారని శ్రీశైలం గౌడ్ నమ్మకం వ్యక్తం చేశారు. "ఇల్లు కోల్పోయిన నిరుపేదల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తాను" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు, స్థానిక ప్రజలు, బాధిత కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "ప్రజల హక్కులు రక్షించడం నా కర్తవ్యమే" అని స్పష్టంగా చెప్పిన కూన శ్రీశైలం గౌడ్ హామీ, నిరాశ్రయులలో కొత్త ఆశను నింపింది.

# పటేల్ గూడలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**అమీన్పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:**
అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ సిద్ధార్థ ఎంక్లేవ్ కాలనీలో మాజీ ఎంపీపీ దేవానందం 5 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం స్థానిక శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. పటేల్ గూడ గ్రామ పరిధిలోని ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి ప్రతీకగా పటేల్ గూడను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. హాజరైన మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్



నితీశా శ్రీకాంత్, కాలనీ అసోసియేషన్ సభ్యులు.



# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య చికిత్స శిబిరం

**- కంటి ఆపరేషన్ కోసం 51 మందిని రేకుర్తి ఆసుపత్రికి తరలింపు**

**చెన్నూర్, సెప్టెంబర్ 22. (వాస్తవ తెలంగాణ న్యూస్) :**
డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో, చెన్నూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, సోమవారం రోజున సాయిరాం ఫంక్షన్ హాల్ వద్ద, ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం ఏర్పాటులో 134 మంది పేరు నమోదు చేసుకొని బీపీ షుగర్ కంటి పరీక్షలు అనంతరం 51 మంది కంటి ఆపరేషన్ కోసం అర్హత సాధించారు. వారిని ఉచిత కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి ఆసుపత్రికి తరలించినట్లు, చెన్నూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి తెలిపారు. ఉచిత




కంటి ఆపరేషన్ కోసం మిగతా వారిని బుధవారం రోజున పంపియడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ లయన్స్ క్లబ్ సభ్యులు కార్యదర్శి లయన్ సౌడం శ్రీనివాస్, కోశాధికారి నిమ్మల సాగర్, జోన్ చైర్ పర్సన్ లయన్ మోదుగుపురం వెంకటేశ్వర్, ఐ క్యాంపు కు చైర్ పర్సన్ లయన్ కుంభం మల్లికార్జున్ రెడ్డి, లయన్ జక్కుల సత్యనారాయణ, లయన్ బెల్లంపల్లి నాగరాజు గౌడ్, లయన్ పెద్దింటి పున్నం లయన్ కప్ప ప్రతాప్ సింగ్, సామాజిక సంఘ సేవకర్తలు కొల్లూరి శంకర్, లట్టి రాజబాబు, రాపల్లి సత్యం, తాండ్ర రాజేష్, ఎం.ఎల్.హెచ్.పి దేవ, సిస్టర్స్ హరితరెడ్డి, సుధ, ఆశ సిబ్బంది స్వప్న, లక్ష్మీ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిజంగా పండగే .. సామాన్య మధ్యతరగతి ప్రజలకు నరేంద్రా మోడీ భారీ నజరానా

**- బిజెపి సీనియర్ నాయకులు జూపల్లి నరేష్**



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ సామాన్యులకి పండగే.. పాలు నుండి టీవీ, కారు వరకు ఈ 400 వస్తువుల ధరలు కేంద్ర ప్రభుత్వం తగ్గింపు ప్రకటించింది.సామాన్య ప్రజలకి ఖర్చుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం జి ఎస్టి రేట్లను తగ్గించింది. అలాగే తగ్గించిన జి ఎస్టి రేట్లను సెప్టెంబర్ 22 నుండి అమలు చేయాలని నిర్ణయించగా....ఈ నిర్ణయంతో వంటగది నుండి మీ కారు, టీవీ-ఫ్రిడ్జ్, హోమ్ అప్లియన్సెస్, పాలు-నెయ్యి-వెన్న, జున్ను, బట్టలు-బూట్లు వరకు ప్రతిదాని ధర మారుతుంది. జిఎస్టి రేట్ల తగ్గింపు ప్రయోజనాలను అందించడానికి ఇప్పటికే మదర్ డైరీ, అమూల్, ఐ టీ సీ వంటి కొన్ని కంపెనీలు ఉత్పత్తుల ధరలను తగ్గించాయి.సెప్టెంబర్ 22 నుండి : కొత్త జి ఎస్టిరేట్లు సెప్టెంబర్ 22 నుండి వర్తిస్తాయి. సెప్టెంబర్ 22 నుండి, జి ఎస్టి కేవలం రెండు శ్లాబ్‌లలో 5% లేదా 18% మాత్రమే ఉంటుంది. పనీర్, నెయ్యి, సబ్బు-షాంపూ వంటి సాధారణ నిత్య వస్తువులతో పాటు ఏ సి, కారు 0% లేదా 5% జి ఎస్టి శ్లాబ్‌లో ఉంచింది. జి ఎస్టి రేట్లను మార్చడం ద్వారా పిండి, బియ్యం, పప్పులు, పాలు, నెయ్యి, వెన్న వంటివి కూడా చౌకగా మారతాయి. మొత్తంగా సెప్టెంబర్ 22 నుండి దాదాపు 375 వస్తువుల ధరలు తగ్గుతాయి.బిజి ఎస్టి తగ్గింపుతో చౌకగా లభించే వస్తువుల వివరాలు ఇలా ఉన్నాయి..పాశ్చురైజెడ్ పాలు, వెన్న, నెయ్యి, వెన్న నూనె, పాల స్ప్రెడ్‌లు, పనీర్ (చీజ్), పనీర్, రోటీ, చపాతీ, పాపడ్, పాస్తా, నూడుల్స్, కౌస్కాస్, పేస్ట్రీలు, కేకులు, బిస్కెట్లు, కార్న్ ఫ్లెక్స్, స్టీల్ గిన్నెలు, నమ్కీన్, భుజియా, మిక్షర్ (ప్యాకేజ్ చేసినవి), సాస్‌లు, మసాలాలు, మసాలా పొడి, టీ, కాఫీ పౌడర్, షికోరి కాఫీ గింజలు, జామ్, జెల్లీ, మార్మాలాడే, కొబ్బరి నీళ్లు (ప్యాక్ చేసినవి), కండెన్సడ్ పాలు, టూత్ బ్రష్, డెంటల్-ఫ్లేట్ బ్రష్, టూత్‌పేస్ట్, పళ్ళ పొడి, టాయిలెట్ సబ్బు, షాంపూ, హెయిర్ ఆయిల్, షేవింగ్ క్రీమ్, షేవింగ్ లోషన్, ఆఫ్టర్ షేవ్, నేప్కిన్లు, పిజ్జా బ్రెడ్, పరాఠా, పరోటా బ్రెడ్, మట్టి గిన్నెలు, సిరామిక్ టేబుల్‌వేర్, కిచెన్‌వేర్, డ్రై ఫ్రూట్స్ ఖర్జూరాలు, అంజూర పండ్లు, పైనాపిల్, అవకాడో, మామిడి (ఎండినవి), సిట్రస్ పండ్లు (నారింజ, మాండరిన్లు, ద్రాక్షపండు, నిమ్మకాయలు) , ఇతర డ్రై ఫ్రూట్స్, గింజల మిశ్రమాలు (చింతపండు తప్ప), బ్రెజిల్ గింజలు, చక్కెర స్వీట్స్, చాక్లెట్, ఇతర బేకర్ల ఉత్పత్తులు, ఐస్ క్రీం, సూప్‌లు, రసం, టమోటా, పుట్టగొడుగుల నిల్వలు, వెనిగర్లో నానపెట్టిన కూరగాయలు, ఈస్ట్, బేకింగ్ పౌడర్, టెక్స్చురైజ్డ్ వెజిటబుల్ ప్రోటీన్, ఎక్స్‌ట్రూడెడ్ నమ్‌కీన్, కొబ్బరి వెన్న, కొబ్బరి నూనె,కొబ్బరి పొడి, మాల్ట్-బార్లీ, కూరగాయల రసాలు, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషీన్, టెలివిజన్ సెట్లు (అన్ని సైజులు) , ఎయిర్ కండిషనర్, మైక్రోవేవ్ ఓవెన్, ఇండక్షన్ కుక్కర్, రైస్ కుక్కర్, హీటర్, గ్రైండర్, మిక్సర్, జ్యూసర్, కుట్టు మెషిన్, వాక్యూమ్ క్లీనర్, ఇస్త్రీ పెట్టె, హెయిర్ డ్రైయర్, హెయిర్ స్ట్రెయిట్నర్, ఎలక్ట్రిక్ షేవర్, రూ.2500లోపు ఉన్న చెప్పుల ధర, కార్పెట్, వెదురు, మెటల్ ఫర్నిచర్, చెక్క ఫర్నిచర్, ప్లాస్టిక్ మోల్డెడ్ ఫర్నిచర్, గ్లాస్ గాజులు, కొవ్వొత్తులు, గొడుగులు, హ్యాండ్‌క్రాఫ్ట్ హ్యాండ్‌బ్యాగులు, పౌచ్‌లు, పర్సులు, హ్యాండ్‌బ్యాగులు, షాపింగ్ బ్యాగులు, చేతితో తయారు చేసిన శాలువాలు, టోపీలు, పెన్సిళ్లు, క్రేయాన్లు, పాస్టెల్లు, సుద్ద, రబ్బరు బ్యాండ్లు, ట్రైసైకిళ్లు, స్కూటర్లు, పెడల్ కార్లు, బొమ్మలు, ప్లేయింగ్ కార్డ్స్, చెస్ బోర్డు, క్యారమ్ బోర్డు, ఎడ్యుకేషనల్ టాయ్స్, పేపర్‌బోర్డ్, వ్యక్తిగత ఉపయోగం కోసం అన్ని మందులు, డయాగ్నస్టిక్ కిట్లు, రియాజెంట్లు, ఫీడింగ్ బాటిళ్లు, సర్జికల్ చేతి గ్లవుజులు, కాంటాక్ట్ లెన్సులు, టాల్కమ్ పౌడర్, ఫేస్ పౌడర్, సిమెంట్, జనపనార, వరి పొట్టు, జిప్సం, సిసల్, బాగస్సే, పత్తి కాండాలు, సిరామిక్ బిల్డింగ్ బ్రిక్స్, బ్లాక్స్, టైల్స్, తబలా, మృదంగం, వీణ, సితార్, ఫ్లూట్, షెహనాయ్, ఢోలక్, సైకిల్, డిష్ వాషర్, బైక్స్ (350సి సి వరకు), స్కూటర్లు, మోపెడ్‌లు, ఆటో, ఈ-రిక్షా,కార్లు (చిన్న ఇంకా మధ్య), విద్యుత్ వాహనాలు, అంబులెన్స్, బస్సులు, ట్రక్కులు, టైర్లు, ట్రాక్టర్ విడి భాగాలు, అగ్గిపుల్లలు ఇంకా కొన్ని ఇతర ఉన్నాయి.దేని ధరలు పెరుగుతాయంటే : పాన్ మసాలా, అన్ని ఫ్లేవర్స్ లేదా స్వీట్ వాటర్, ఆల్కహాల్ లేని పానీయాలు, కార్బోనేటేడ్ పండ్ల పానీయాలు, కెఫిన్ ఉన్న పానీయాలు, మొక్కల ఆధారిత పాల పానీయాలు, ముడి పొగాకు, పొగాకు ఉన్న ఉత్పత్తులు, సిగార్లు, సిగరెట్లు పొగాకు/నికోటిన్ ఉత్పత్తులు, బొగ్గు, బ్రికెట్లు, బొగ్గుతో తయారైన ఘన ఇంధనాలు, లిగ్నైట్, మెంథాల్ ఉత్పన్నాలు, బైక్స్ (350సి సి పైన), ఎస్ యు వి లు, లగ్జరీ కార్లు, రివాల్వర్లు ఇంకా పిస్టల్స్, ప్రైవేట్ జెట్‌లు, వ్యాపార విమానాలు, హెలికాప్టర్లు, షిప్స్‌పై ఇలా బీజేపీ ప్రభుత్వం జిఎస్టి సవరణ చేసి సామాన్య, మధ్యతరగతిప్రజలకుభారీ నజరానాను అందించాయి.

# పోలీసులకు ప్రత్యేక గ్యాస్ సౌకర్యం



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద సోమవారం, పోలీసు సిబ్బంది కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక గ్యాస్ ఆటోలను ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆన్లైన్లో గ్యాస్ బుక్ చేసుకుంటే రెండు రోజుల్లో ఇంటికి గ్యాస్ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సిహెచ్ రఘునందన్ రావ్, ఏఆర్ డీఎస్పీ నరేందర్, ఆర్.ఐ.లు రామారావ్, రాజశేఖర్ రెడ్డి, డానియల్ పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లు

**- ఎమ్మెల్యే జిఎంఆర్**

**- జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష**



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా జిహెచ్ఎంసి పరిధిలోని చెరువుల వద్ద పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 29న సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకీ చెరువు, తిమ్మక్క చెరువు, రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రాయసముద్రం, తదితర చెరువుల కట్టలపై పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయా లని అధికారులను ఆదేశించారు. మహి ళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బతుకమ్మ ఘాట్లను సిద్ధం చేయడంతో పాటు విద్యుత్ లైట్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువులో బతుకమ్మలను విడిచే సమయంలో పూర్తిస్థాయిలో సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్, డిఈ కృష్ణ వేణి, ఏఈ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు,

# పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు.

**- పేదల జీవితాలతో ఆడుకోవద్దు.**

**- మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ .**









**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరమారం డివిజన్ పరిధిలోని గాలి పోచమ్మ బస్తీ, బాలయ్య బస్తి, నరసింహ బస్తి లలో ఆదివారం హైడ్రా అధికారులు చేపట్టిన కూల్చివేతలను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఎంపీ ఈటెల రాజేందర్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ మేరకు ఆయన సోమవారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో కలియ తిరుగుతూ బాధితులతో మాట్లాడారు. వారికి ధైర్యాన్ని నింపారు. అధైర్య పడుద్దని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూగాజుల రామారంలో పేదల ఇళ్లు హైడ్రా అధికారులు కొల్లగొట్టడం హేయమైన చర్యగా అభివర్ణించారు. పేద ప్రజలు కన్నీరు మున్నీరు అవుతున్నా కనికరించకపోవడం బాధాకరమన్నారు.నిజాం, రాజులు కూడా ఇంత మూర?ంగా ప్రవర్తించలేదు అని విమర్శించారు. వీరేమీ పాకిస్తాన్, బంగ్లాదేశ్ వారు కాదు కదా.. భరత మాత ముద్దు బిడ్డలే కదా.శత్రుదేశం మీద దాడి చేసినట్టు ఏంటి ఈ దాడి అని ప్రశ్నించారు. కరెంటు స్తంభాలు కూలగొట్టి కరెంటు లేకుండా, తాగడానికి నీళ్లు కూడా లేకుండా చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్.. నోరు లేని వారికి, దిక్కు లేని వారికి, పేదరికంలో మగ్గుతున్న వారికి కన్నీళ్ళు పెట్టిస్తే నీకు మంచి జరుగుతుందా ? ప్రశ్నించారు.మూడు వందల గుడిసెలు కూలగొట్టి 15 వేల కోట్ల రూపాయలు కాపాడానంటూ ట్విట్టర్లో పెట్టుకోవడానికి సిగ్గు ఉందా ? అని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ ఇకనైన ఆపండి పేద ప్రజలపై మీరు చూపే ప్రతాపాన్ని ఆపాలని అన్నారు. పేద ప్రజలను మోసం చేసి ప్రభుత్వ భూమిని కబ్జా చేసి పేద ప్రజలకు అమ్మిన బ్రోకర్లను గుర్తించి వెంటనే వారిని అరెస్ట్ అరెస్టు చేయాలని సూచించారు. వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అమాయకులైన పేద ప్రజలను మోసం చేసి అమ్మిన వారిని ఉరితీయాలని తెలిపారు. వారి దగ్గర నుండి డబ్బులు రికవరీ చేయాలని అన్నారు. కానీ పేదల జీవితాలతో ఆడుకోవద్దు అని కోరారు. పేదల జోలికి వస్తే మాడి మసైపోతారని అన్నారు. బతుకమ్మ పండుగ రోజు వీరి బ్రతుకులు రోడ్డున పడేయడం సరికాదన్నారు. పండగ రోజు కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపవలసిన వృద్ధులు, చిన్నపిల్లలు రాత్రంతా వర్షంలో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సాటి మనుషులు అనే మానవత్వం కూడా లేదా మీకు ? అని ప్రశ్నించారు. వెంటనే కరెంటు ఇవ్వాలని, నీళ్లు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు తండ్రులు ఇప్పుడు పిల్లలు కూడా ఉంటున్నారు అని అన్నారు. గుట్టలు పుట్టలు ఉండి ఏ ఒక్క మనిషి కూడా దిక్కులేనప్పుడు 5 వేలకు ఎకరం ఉన్నపటి నుండి వీరు ఇక్కడ ఉంటున్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారు. కాళ్ళు చేతులు పోగొట్టుకొని మరి బ్రతుకుతున్నారు అని అన్నారు. 60 గజాలు గుడిసెలలో ఉండే వాడి మీదనా మీ ప్రతాపం అని ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూం దేవుడు ఎరుగు40 ఏళ్లుగా ఇక్కడే బ్రతుకుతూ.. పని చేసి బ్రతికే పేదవారి ఇళ్ళు కూల్చడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. దేశం ఇంకో దేశం మీద దాడి చేసినట్టుదొంగ దెబ్బ తీసినట్టు.. పదుల సంఖ్యలో %జీజదీ% లు పెట్టి ఆదివారం వచ్చి కళ్ళముందు ఇల్లు కొల్లగొట్టడం ఏంటని ప్రశ్నించారు. ఉన్న వారికైనా లేనివారికైన పిల్లలు పిల్లలే కదా..రాత్రి అంత ఆ పిల్లలతో వర్షంలో ఇబ్బందులు పడ్డారు.కరెంటు స్తంభాలు కూలగొట్టి కరెంటు లేకుండా, తాగడానికి నీళ్లు లేకుండా చేశారు. చనిపోయినా దిక్కులేనీ వాళ్ళు ఇక్కడ ఉంటున్నారు.వారి దీనావస్థికి కనికరించండి అన్నారు. 15 వేల కోట్ల కాపాడిన అంటు న్నారు. 300 ఎకరాలు అంటున్నారు ఇక్కడ ఉంది 300 గుడిసెలు,.ఇల్లు. వాటిని కూలగొట్టి 15 వేల కోట్లు కాపాడాం అని సోషల్ మీడియాలో.. మీ ట్విట్టర్ లో ప్రచారం చేసుకోవడానికి ... సిగ్గు ఉందా అని ఆరోపించారు. హైడ్రా మీకు దమ్ముంటే ప్రభుత్వం స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించండి. పేద వాళ్ళ ఇల్లు కూలగొట్టి పేదవారి జీవితాలతో చెలగాటమా డవద్దు సూచించారు.రంగనాథ్ ఇక్కడికి వచ్చి చూడు ..శంకర్ హిల్స్ లాంటివి, వంద కోట్ల ఎకరా ఉన్న భూములు కబ్జా పెడితే పట్టించుకోరు, నోరు లేని వారిని, దిక్కు లేని వారిని, పేదరికంలో మగ్గుతున్న వారికి కన్నీళ్ళు పెట్టిస్తే నీకు మంచి జరగదు అని అన్నారు.

# నేరాల నియంత్రణ లక్ష్యంగా పోలీసులు పనిచేయాలి : అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్



**కుభీర్ :** నేరాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు పనిచేయాలని భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ అన్నారు. నిర్మల్ జిల్లా కుభీర్ పోలీస్ స్టేషన్‌ను ఆయన సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన పరిసరాలను పరిశీలించి, పోలీసులతో కలిసి వివిధ రకాల మొక్కలను నాటారు.అంతకుముందు స్టేషన్ ఆవరణలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి నేరాల నియంత్రణకు కృషి చేయాలని ఎస్సై కృష్ణారెడ్డికి సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, మోసపూరిత ఆన్‌లైన్ కార్యకలాపాలను అరికట్టడం, తక్షణ చర్యల ద్వారా బాధితులకు న్యాయం చేయడం వంటి అంశాల్లో ముందుండాలని పేర్కొన్నారు.సైబర్ క్రైం దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం అత్యంత కీలకమన్నారు. భవిష్యత్తులో మరింత నైపుణ్యంతో కేసులు పరిష్క రించేలా సైబర్ వారియర్‌లను ప్రోత్సహిస్తున్నామన్నారు. సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ లో నియమించిన సైబర్ వారియర్స్ తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాలన్నారు.సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపో ద్వారా బాధితులకు న్యాయం చేయడం వంటి అంశాల్లో ముందుండాలని పేర్కొన్నారు.సైబర్ క్రైం దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం అత్యంత కీలకమన్నారు. భవిష్యత్తులో మరింత నైపుణ్యంతో యిన వ్యక్తులు డబ్బు బ్యాంకులో ఫ్రిజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. అనుకోని రీతిలో ఎవరైనా సైబర్ నేరానికి గురైతే కంగారు పడకుండా వెంటనే 1930 ఫోన్‌పోర్టల్‌ను గానీ, దగ్గర్లోని పోలీస్ స్టేషన్‌లో గాని సంప్రదించాలని వెల్లడించారు.

# పామాయిల్ ఫ్యాక్టరీ రైతుల జీవితాలకు గేమ్ ఛేంజర్

**సిద్దిపేట జిల్లా:** నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ మనకు ఎమోషన్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో హరీశ్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని పామాయిల్ ఫ్యాక్టరీలో ఉత్పత్తిని ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు వంటేరు యాదవరెడ్డి, దేశపతి శ్రీనివాస్‌తో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ మనకు ఎమోషన్ అని.. ఈ ఫ్యాక్టరీ వేలాది మంది రైతుల జీవితాల్లో గుణాత్మక మార్పును తీసుకువస్తుందన్నారు. మనం చాలా ఫాక్టరీలు చూస్తుంటామని.. కానీ, ఇది భిన్నమైందన్నారు. ఈ ప్రాంత రైతుల నవశకానికి ఈ ఫ్యాక్టరీ నాంది అని తెలిపారు. గాలిలో తేమ ఎక్కువ ఉన్న చోటనే పామాయిల్ పండుతుందని.. కేసీఆర్ కృషితో రాష్ట్రమంతా పామాయిల్‌కు అనుకూలంగా మారిందన్నారు. ఒక్కసారి పంట వేస్తే 30 సంవత్సరాల వరకు రైతుకు ఆదాయం వస్తుందన్న ఆయన.. ఉద్యోగులకు నెల రోజుకు జీతం వస్తే.. పామాయిల్ రైతులకు 20 రోజులకే డబ్బులు చేతికి అందుతాయన్నారు.కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయకుండానే ఇదంతా సాధ్యమాపామాయిల్ ఫ్యాక్టరీ రైతుల జీవితాలకు గేమ్ ఛేంజర్‌లాంటిదని తెలిపారు. 2018లో తేమ



తక్కుందని ఆయిల్ పామ్ సాగుకు ఐఐఓపీఆర్ అనుమతి ఇవ్వలేదని, కాళేశ్వరం నీటితో ఎండల్లోనూ చెరువులు, చెక్ డ్యాములు మత్తళ్లు దుంకినయ్ అని.. భూముల్లో తేమశాతం పెరగడంతో ఆయిల్ పామ్‌కు అనుమతులు ఇచ్చారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయకుండానే ఇదంతా సాధ్యమైందా? అని హరీశ్ ప్రశ్నించారు. ఇక్కడికి నీళ్లొచ్చినా.. ఆయిల్‌పామ్ సాగవుతున్నా అంతా కాళేశ్వరం పుణ్యమేనన్నారు. 2022 జూన్ 5న రామచంద్రాపూర్‌లోని మడుపు ఎల్లారెడ్డి పొలంలో మొదటి మొక్కతో నాంది పలికామని.. అందరినీ బ్రతిమాలి నాదే బాధ్యత అని భరోసా ఇస్తే పామాయిల్ సాగు చేశారని హరీశ్‌రావుకు గుర్తు చేశారు. చుట్టుపక్కల ఐదు జిల్లాల రైతులకు ఈ ఫ్యాక్టరీతో ప్రయోజనం ఉంటుందన్నారు. మొక్కలు నాటి ఆయిల్‌పామ్ సాగు చేసి ఫ్యాక్టరీ పెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. అత్యాధునిక టెక్నాలజీతో ఈ ఫ్యాక్టరీని నిర్మించామన్నారు.కాంగ్రెసోళ్లు జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నరు.ఆ ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు కాంగ్రెసోళ్లు జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారని సెటైర్లు వేశారు. మన ప్రభుత్వం ఉంటే ఏడాది ముందే ఫ్యాక్టరీ ప్రారంభమయ్యే దన్నారు. వంద టన్నుల ఆయిల్ పామ్ గెలలకు 19 టన్నుల పామాయిల్ వస్తుందని హరీశ్‌రావు తెలిపారు. గోద్రెజ్, పతంజలి సహా అనేక కంపెనీల ప్రతినిధులు ఈ ఫ్యాక్టరీని చూసిపోతున్నారన్నారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ పెట్టాలన్నది కేసీఆర్ సంకల్పమని.. రైతును రాజును చేసే పంట ఆయిల్ పామ్ సాగు అని తెలిపారు. ఎకరానికి లక్షన్నర రూపాయలు వచ్చే బంగారం లాంటి పంట ఆయిల్ పామ్ అని.. ఇందులో ఇంతర పంటగా కోకో సాగు చేస్తే మరో లక్ష ఆదాయం వస్తుందన్నారు. ఈ పంటలతో ఎకరానికి ఏడాదికి రూ.2.50లక్షల ఆదాయం వస్తుందని వివరించారు.

# ఓటుకు నోటు కేసు సుప్రీంలో వాదనలు పూర్తి తీర్పు రిజర్వ్

**హైదరాబాద్/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** ఓటుకు నోటు కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. ఈకేసుకు సంబంధించి సుప్రీంలో వాదనలు జరుగగా తీర్పును న్యాయస్థానం రిజర్వ్ చేసింది. ఓటుకు నోటు వ్యవహారంలో జెరూసలెం మత్తయ్యపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను హైకోర్టు కొట్టివేయడంపై సుప్రీం ధర్మాసనంలో రాష్ట్ర ప్రభుత్వం సవాల్ చేసింది. దీనిపై (సోమవార ం) వాదనలు జరుగగా.. తీర్పును సుప్రీం రిజర్వ్ చేసింది. ఛార్జిషీట్‌లో, ఎఫ్ఐఆర్‌లో ఏ4గా ఉన్న నిందితుడిపై ఎలాంటి చర్యలు వద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టుకు తెలిపారు.హైకోర్టే ట్రయల్ నిర్వహించి తీర్పు ఇచ్చేసిందని ప్రభుత్వం పేర్కొంది. కేసు ప్రాథమిక దశలోనే... నిందితుడిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ని కొట్టివేసిందని ప్రభుత్వం తరపు న్యాయవాది వాదించారు. మొత్తం కేసులో కీలక నిందితుడిగా ఉన్న వ్యక్తిపై ఎఫ్ఐఆర్ కొట్టివేయడం దర్యాప్తుపై ప్రభావం చూపుతోంది కాబట్టి... దర్యాప్తు కొనసాగించేందుకు అవకాశం ఇవ్వాలని కోర్టును సర్కార్ కోరింది. అయితే ఈ కేసులో హైకోర్టు అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే ఆదేశాలు ఇచ్చిందని మత్తయ్య తరపు న్యాయవాది వాదనలు వినిపించారు.ఇరువురి వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పును వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో సీఎం ఉన్నా... నిందితుడిపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టివేయడాన్ని సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇక్కడికి రావడాన్ని అభినందించాలని సీజేఐ వ్యాఖ్యానించారు. దీనిపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది మేనకా గురుస్వామి 'అది రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత' అని పేర్కొన్నారు.



# మంత్రి సీతక్క చొరవతో ఆ రోడ్లకు మహర్దశ

**హైదరాబాద్:** తెలంగాణ సర్కార్ రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుంది. కొత్త రహదారుల నిర్మాణం, ఉన్న వాటిని విస్తరించడం, అభివృద్ధి చేయడం కోసం భారీ ఎత్తున నిధులను కేటాయిస్తుంది. అలానే రాష్ట్రంలో హ్యామ్ రోడ్లు, గ్రీన్‌ఫీల్డ్ రహదారుల నిర్మాణం కోసం కూడా చర్యలు తీసుకుంటుంది. ప్రధాన పట్టణాలు, నగరాల్లో మాత్రమే కాక.. గ్రామీణ ప్రాంతాల్లో కూడా నూతన రహదారుల నిర్మాణం, రోడ్ల విస్తరణకు చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలో తాజాగా రేవంత్ సర్కార్.. మంత్రి సీతక్క చొరవతో ఆ ప్రాంతంలో రోడ్ల విస్తరణకు ఏకంగా 12 కోట్ల రూపాయలు కేటాయించింది. సర్కార్ నిర్ణయంతో ఆ ప్రాంతం రూపురేఖలు మారిపోనున్నాయి. దీనికి సంబంధించిన వివరాలు..తెలంగాణ రాష్ట్ర పంచాయ తీరాజ్ శాఖ మంత్రి సీతక్క చొరవతో మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ మండల కేంద్రంలోని రోడ్ల విస్తరణకు రేవంత్ సర్కార్



తాజాగా ఆమోదం తెలిసింది. ఈ ప్రాంతంలో రోడ్లు వెడల్పు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం 12 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో.. ఆర్ అండ్ బీ శాఖ ఇంజినీర్లు రోడ్ల విస్తరణ పనుల కోసం టెండర్లు పిలిచేందుకు ప్రణాళికలు రెడీ చేస్తున్నారు.నిలో భాగంగా ఇల్లందు రోడ్డు 48వ కిలోమీటర్ రాయి నుంచి నర్సంపేట వైపు ఉన్న 50వ కిమీ రాయి వరకు రోడ్డును వెడల్పు చేయనున్నారు. దీంతోపాటు గుంజేడు రోడ్డులో డంపింగ్ యార్డ్ వరకు రోడ్డును వెడల్పు చేయనున్నారు. అలానే ఓటాయి రోడ్డు విషయానికి వస్తే.. భూర్కపల్లి వాగు వంతెన వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఈ ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న రహదారిని 4 వరుసలుగా విస్తరించి.. మధ్యలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తారు. ఈ రహదారుల వెడల్పుకు ప్రత్యేక చొరవ చూపినందుకు గాను మంత్రి సీతక్కకు జిల్లా కాంగ్రెస్ నేతలు, ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# ఓ వైపు పడకేసిన పారిశుద్ధ్యం మరోవైపు పంచాయతీ కార్యదర్శుల అప్పుల తిప్పలు

**మెదక్ రూరల్, సెప్టెంబర్ 22 :** పారిశుద్ధ్యం లోపించి పల్లెలు అస్తవ్యస్తంగా మారాయి. గ్రామాలలోని ప్రధాన వీధులు మురుగు నీరు నిలిచి ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి అస్తవ్యస్తంగా తయారయ్యా యి. మెదక్ ,హవేలీ ఘనపూర్ మండలాల పరిధిలోని గ్రామ పంచాయ తీల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మురుగు కాలువలు నిండి, రోడ్లపై మురు గు నీరు పారుతోంది. అదేవిధంగా చెత్తాచెదారం ఎక్కడబడితే అక్కడే ఉండిపోయింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీ గ్రామ పంచాయతీకి ట్రాక్టర్లు ఇచ్చింది.గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంలో మంజూరు చేసిన ట్రాక్టర్లు సగం కంటే ఎక్కువగా నిరుపయోగంగా మారాయి. కనీసం డీజిల్ పోసేందుకు కూడా డబ్బ లు లేక పంచాయతీ కార్యదర్శులు లబోదిబోమంటున్నారు. ఈగలు, దోమల బెడద ఎక్కువైంది. కనీసం మురుగు కాలువల గుండా బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదు. గ్రామంలోని ప్రధాన వీధులలో రోడ్లపై ఎక్కడికక్కడ నీరు నిలిచి బురదమయంగా మారడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.పంచాయతీల్లో నిధుల కొరత సర్పంచుల పదవీకాలం ముగిసినప్పటి నుంచి కేంద్రం నుంచి నయాపైసా రాలేదు. పల్లెలపై రాష్ట్ర ప్రభుత్వం కనికరించలేదు. కొన్ని నెలలకు సంబంధించిన కేంద్రం నిధులు పెండింగ్ ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కార్మికుల వేతనాల కోసం కొద్దిపాటి నిధులు సమకూర్చినట్లు సమాచారం. అంతే తప్ప గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం గ్రామ పంచాయితీలకు నిధులు మాత్రం ఇవ్వడం లేదు. ఇక ఇంటి పన్నుల రూపంలో వచ్చిన నిధులపైన పంచాయతీలు ఆధారపడి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు చర్చించుకుంటున్నారు.




# సోషల్ మీడియాలో వార్తలపై హైడ్రా కమిషనర్ గుస్సా

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** నాలాలు, చెరువులను కబ్జా చేసి కట్టిన ఆక్రమణలు కూల్చివేశామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. నాలాలు, చెరువులను కబ్జా చేస్తే వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. చెరువులు సమాజ ఆస్తులని.. వాటిని కాపాడే బాధ్యత తమదని వెల్లడించారు. బతుకమ్మ కుంట రూపు రేఖలు మార్చామన్నారు. గాజులరామారంలో ల్యాండ్ గ్రాబర్స్ అడ్డగోలుగా కబ్జా చేశారని తెలిపారు. 300 ఎకరాలకు పైగా కబ్జా చేశారని.. 900 పైగా ఇళ్ళు ఉన్నాయని వెల్లడించారు. నిన్న 260 ఇళ్ళు కూల్చామని.. 640 ఇళ్ళు కూల్చిలేదని తెలిపారు. ప్రభుత్వ స్థలం అని తెలియక కొంత మంది పేదలు ఇళ్ళు కొనుకున్నారని చెప్పారు.బిల్డర్స్‌తో హైడ్రా ఎక్కడా లాలూచి పడలేదని తేల్చిచెప్పారు హైడ్రా కమిషనర్. 12 పెద్ద బిల్డర్స్‌పై కేసులు బుక్ చేశామన్నారు.




సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్టెక్స్, వాసవీ బిల్డర్స్‌తో తాము రాజీ పడలేదని చెప్పుకొచ్చారు. 2024, జులై 19న హైడ్రా ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు 923.14 ఎకరాలు కాపాడమన్నారు. దీని విలువ 45 నుంచి 50 వేల కోట్ల రూపాయలుగా తెలిపారు. దాదాపు 581 అక్రమణలు కూల్చివేశామన్నా రు.50, 60 ఏళ్ల నుంచి చెరువులు కబ్జా అవుతున్నాయని అన్నారు. హైడ్రా 14 నెలల నుంచి చెరువుల ఆక్రమణలు తొలగిస్తున్నామ న్నారు. చెరువులు, నాలాల కబ్జాపై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. చెరువుల్లో డంపింగ్‌పై 75 కేసులు పెట్టామని చెప్పారు. ఇటీవల కురిసిన వర్షాలకు ముగ్గురు నాలాల్లో కొట్టుకుపోయారని.. అందులో వలిగొండ దగ్గర ఒక్కరి మృతదేహం దొరికిందని.. ఇంకా ఇద్దరి ఆచూకీ దొరకాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు.

# దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ఉద్రిక్తత

**సూర్యాపేట, సెప్టెంబర్ 22:** జిల్లాలోని పాలకీడు మండలం దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఫ్యాక్టరీపై, అడ్డుకోబోయిన పోలీసులపై బిహార్ కూలీలు దాడి చేశారు. ఇటీవల కంపెనీలో ఓ బిహార్ కార్మికుడు ప్రమాదవశాత్తూ మరణించాడు. దీంతో అతడి కుటుంబాన్ని ఆదుకోవాలని.. పరిహారం చెల్లించాలని ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని తోటి కార్మికులు కోరారు. అయితే కార్మికుల విన్నపాన్ని యాజమాన్యం పట్టించుకోలేదు. ఈ విషయంపై పలుమార్లు ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని కలిసి వినతి చేశారు కూలీలు. అయినప్పటికీ వారు పట్టించుకోకపోవడంతో బిహార్ కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు.(సోమవారం) ఫ్యాక్టరీ వద్దకు చేరుకుని ఫ్యాక్టరీపై దాడి చేశారు.. అంతేకాకుండా పరిశ్రమలోని అధికారులపైనా దాడికి పాల్పడ్డారు. ఫ్యాక్టరీ ఆఫీసు అద్దాలు ధ్వంసం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో విషయం తెలిసిన పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. దాడికి పాల్పడుతున్న బిహార్ కూలీలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులతో కార్మికులు వాగ్వాదానికి దిగారు. చివరకు పోలీసులపై కూడా కార్మికులు దాడి చేశారు. పోలీసు వాహనంపై రాళ్లు రువ్వి.. వాహనం ధ్వంసం చేశారు. ఈ క్రమంలో ఫ్యాక్టరీ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది.




# కాంగ్రెస్‌కు ఓటేస్తే మన ఇండ్లను కూల్చేందుకు లైసెన్స్ ఇచ్చినట్లే

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** కాంగ్రెస్‌కు ఓటేస్తే మన ఇండ్లను కూల్చేందుకు లైసెన్స్ ఇచ్చినట్లే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ బోరబండ డివిజన్ బూత్‌స్థాయి సమావేశం సోమవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై.. మాట్లాడుతూ పేద ఇండ్లను రేవంత్‌రెడ్డి ఆదివారమే ఎందుకు కూల్చివేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో హైకోర్టు సెలవు దినాల్లో కూల్చివేతలు వద్దని స్పష్టంగా చెప్పిందని గుర్తు చేశారు. గాజులరామారంలో కోర్టు సెలవు రోజులు చూసుకొని మరీ పేదల ఇండ్లను కూల్చేశారని ఆరోపించారు. ఇవాళ గాజులరామారం.. రేపు జూబ్లీహిల్స్‌లోని బోరబండ బస్తీకి సైతం హైడ్రా పేరుతో వస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మన ఇళ్లు కూల్చేందుకు లైసెన్స్ ఇచ్చినట్లేనన్నారు. బీఆర్ఎస్ కార్యకర్త సర్దార్ ఇంటిని కూల్చివేశారని.. కాంగ్రెస్ కూల్చిన ఇళ్లను మళ్లీ కట్టించి ఇచ్చే బాధ్యత నాదేనన్నారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇండ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇండ్లకు వెళ్లదని విమర్శించారు. సీఎం సోదరుడు, మంత్రులు పొంగులేటి, వివేక్ వంటి వారు.. ప్రభుత్వ స్థలాల్లో, చెరువులపైన ఇండ్లు కట్టుకున్నా హైడ్రా కూల్చివేయలేదన్నారు.దొంగను దొంగ లెక్క చూడక మరెలా చూస్తారు.ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువులోనే వివేక్, పొంగులేటి, కేవీపీ ఇండ్లు ఉన్నాయని తెలిపారు. శని, ఆదివారాలుల వచ్చాయంటేనే పేద ఇండ్లను హైడ్రా కూల్చివేస్తోందని మండిపడ్డారు. హైదరాబాద్‌ను కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశామని.. 42 ఫ్లైఓవర్లు కట్టామన్నారు. రాహుల్ గాంధీకి హైడ్రా కూల్చివేతలు, బీఆర్ఎస్ ప్రభుత్వం




చేసిన అభివృద్ధి ఏవీ కనపడవని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి జెండా కాంగ్రెస్ అయినా.. ఎజెండా బీజేపీదేనని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్‌లు రెండూ ఒక్కటేనని.. మతాల మధ్య చిచ్చుపెడుతున్నాయని ఆరోపించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఒక్క పంచాయితీ కూడా లేదని.. పదేళ్లు జోర్దార్‌గా నడిచిన పాలన ఇప్పుడు ఆగమైందన్నారు. కేసీఆర్ రూ.లక్ష ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తామన్నారని.. ఇచ్చారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. అప్పుడు ఎక్కడా పుట్టలేదని ఏ ముఖ్యమంత్రి అయినా అంటారా? అని నిలదీశారు. రాష్ట్రానికి సీఎం అయి ఉండీ ఇలా మాట్లాడుతారా? దొంగను దొంగ లెక్క చూడక మరెలా చేస్తారని ప్రశ్నించారు. ఎంతో మంది సీఎంలను చూశామని.. ఇలాంటి సీఎంను ఎక్కడా చూడలేదన్నారు. ఇస్తామన్న హామీలపై నిలదీస్తే.. నన్ను కోసుకు తింటారా? అని అంటున్నాడని.. బీఆర్ఎస్ హయాంలో కరోనా టైమ్‌లోనూ ఏ సంక్షేమ పథకం ఆపలేదని.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన వాటినే ఇప్పుడు ప్రారంభిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. మనం కట్టిన ఫ్లైఓవర్లకు సున్నం వేసి ఇప్పుడు ప్రారంభిస్తున్నారన్నారు.మోదీ జీఎస్టీ తగ్గించి పండగ చేస్కో అంటున్నడుప్రధాని మోదీ హెచ్1బీ వీసాల గురించి ఏమైనా చెప్తాడేమోనని అనుకున్నానని.. జీఎస్టీ తగ్గించి పండుగ చేసుకో అని చెప్తున్నారని ఆరోపించారు. మొన్నటిదాకా రక్తం తాగి.. ఇప్పుడు జీఎస్టీ తగ్గించి పండగ చేస్కో అంటే ఎలా? అని నిలదీశారు. నాడు గ్యాస్ ధర 450 ఉంటే.. ఇప్పుడు వెయ్యి దాటిందన్నారు. ముడి చమురు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గలేదని.. ఇస్తామన్న రెండుకోట్ల ఉద్యోగాలు ఎక్కడ? అని ప్రశ్నించారు. మతం పేరిట రాజకీయం చేయడం మాత్రమే బీజేపీకి, మోదీకి వచ్చునన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత హైదరాబాద్‌లో ఉచిత మంచినీళ్లు ఆపేస్తారని.. జూబ్లీహిల్స్ ఎన్నిక కోసం రాష్ట్రం మొత్తం ఎదురుచూస్తోందన్నారు. జూబ్లీహి ల్స్‌లో ఓటర్ల రూపంలో రేవంత్‌రెడ్డికి గుణపాఠం చెప్పాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గతంలో జూబ్లీహిల్స్‌లో 4700 మెజా రిటీ వస్తే ఈ సారి 10వేలు దాటాలన్నారు. అడ్డగోలు పైసలతో.. అలవిగాని హామీలతో ప్రమాణం చేస్తామని కాంగ్రెస్ నేతలు వస్తారని.. తప్పిదారి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని.. వాళ్లను ఎక్కడ కొట్టాలో అక్కడే కొట్టాలన్నారు. జూబ్లీహిల్స్, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దల ఆస్తులను వదిలి, పేదల ఇళ్లను కూల్చేస్తున్నారు

**హైదరాబాద్:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత గాజుల రామారంలో హైడ్రా కూల్చిన ఇళ్లను పరిశీలిం చారు. ఈ భూములు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించారు. అప్పట్లో ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకుంటే కబ్జాలు జరిగేవి కావు. కానీ ఇప్పుడు 260 ఎకరాల భూమి, పక్కనున్న భూమితో కలిపి 400 ఎకరాలు పలుమార్లు కబ్జాకు గురైందన్నారు.హైడ్రా అకస్మాత్తుగా వచ్చి, పెద్దల ఆస్తులను వదిలి, పేదల ఇళ్లను కూల్చేసిందన్నారు. పండగ సమయంలో కూడా ఈ చర్యలు దారుణమని వ్యాఖ్యానించారు. కోర్టు కూల్చేసిందన్నారు. పండగ సమయంలో కూడా ఈ చర్యలు దారుణమని వ్యాఖ్యానించారు. కోర్టు శని, ఆదివారాల్లో ఇలాంటి చర్యలు తీసుకోవద్దని స్పష్టంగా చెప్పింది. న్యాయవ్యవస్థను గౌరవిం చాలి, కానీ ప్రభుత్వం ఆదివారం బస్తీల్లో ఇళ్లను కూల్చింది. పేదలు, వృద్ధులను రోడ్డున పడేశారు.కరెంటు, గ్యాస్ బిల్లులు చెల్లించే వారిని కూడా విడిచిపెట్టలేదని పేర్కొన్నారు. ఇది పేద ప్రజలపై జరిగిన దాడి అని వ్యాఖ్యానించిన కవిత.. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఇండ్లు కోల్పోం యిన 200 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి రూ.50,000 పరిహారం ఇవ్వాలని, వచ్చే నెల ఆరో తారీకు లోపల ఇది జరగాలన్నారు.



# రిజర్వేషన్లపై కలెక్టర్ సమీక్ష

**పెద్దపల్లి :** పంచాయతీరాజ్ శాఖ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి కలెక్టరేట్‌లో ఈ రోజు స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధం, రిజర్వేషన్ల ఖరారుపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ శాఖస్థానిక సంస్థల ఎన్నికల ప్రణాళికను విడుదల చేసిందని, దీని ప్రకారం జిల్లాలోని గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీసభ్యుడు, జడ్పీటీసీ సభ్యుడు, ఎంపీపీ, పంచాయతీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలని అన్నారు. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన సర్వే ప్రాతిపదికన బీసీలకు 42 శాతం, ఎస్సీ, ఎస్టీ లకు 2011 జనాభా లెక్కల మేరకు, 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు.షెడ్యూల్డ్ ఏరియాలో ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యుల రిజర్వేషన్ ఎస్టీ జనాభా దామాషాలో 50 శాతం తగ్గకుండా ఖరారు చేస్తారని, వంద శాతం ఎస్టీ గ్రామ



పంచాయతీలో సర్పంచులు, వార్డు సభ్యుల పదవులన్నీవారికే రిజర్వ్ చేస్తారని కలెక్టర్ కోయశ్రీ తెలిపారు. జడ్పీటీసీ() సభ్యుడు, ఎంపీపీ అధ్యక్ష స్థానాలకు రిజర్వేషన్ కలెక్టర్ స్థాయిలో, ఎంపీటీసీ సర్పంచ్ పదవులకు ఆర్డీఓ, వార్డుల రిజర్వేషన్లను ఎంపీడీవో ఖరారు చేయాలని అన్నారు.గత ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కేటాయించిన సీట్లను మినహాయించి, మిగిలిన వాటిలో ఆయా వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కేటగిరీ(లలో 50 శాతం సీట్లు మహిళలకు కేటాయిస్తారని, గత ఎన్నికల్లో మహిళలకు కేటాయించి సీట్లను మినహాయించి మిగిలిన వాటికి లాటరీ పద్ధతిన రిజర్వేషన్లు ఖరారు చేస్తారని, ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కేటాయించిన తర్వాత మిగిలిన సీట్లను జనరల్ గా గుర్తిస్తారని అన్నారు.సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కృష్ణమ్మ పరవళ్లు



**నంద్యాల:** మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. ఎగువన తుంగభద్ర ఆల్మట్టి డ్యామ్‌లో నుంచి వరద నీరు శ్రీశైలం జలాశయం లోకి వస్తోంది. శ్రీశైలం జలాశయంలోకి 2,44,017 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. సోమవారం పది రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా 10గేట్లు ఎత్తి 2,69,426 క్యూసెక్కుల నీటిని సాగం కు విడుదల చేస్తున్నారు. ఇలా పది గేట్లు ఎత్తడం ఈ సీజన్‌లో ఆరోసారి. జూరాల నుంచి 28 ,825 క్యూసెక్కుల నీరు, స్పీల్ వే నుంచి 1,97,026 క్యూసెక్కుల నీరు వస్తుంది. సుంకేశుల బ్యారేజ్‌ల నుంచి శ్రీశైలం ప్రాజెక్టులోకి 17916 క్యూసెక్కల నీరు, హంద్రీ నుంచి 250 క్యూసెక్కుల నీరు చేరుతుంది. విద్యుదుత్పత్తి ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు 65, 556 క్యూసెక్కులను దిగువన సాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైల జలాశయంలో పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం జలాశయంలో 883.40 అడుగులు ఉన్నాయి. జలాశయంలో నీటి సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం జలాశయంలో నీటి సామర్థ్యం 206.9734 టీఎంసీలుగా నమోదైంది. విద్యుత్ ఉత్పత్తికి కుడి ఎడమల నుంచి 65,556 క్యూసెక్కుల నీటిని సాగరకు విడుదల చేస్తున్నారు.ఏపీ జల విద్యుత్ కోసం 30,241 క్యూసెక్కుల నీటితో 14.432 మిలియన్ యూనిట్ల విద్యుత్తును జనరేట్ చేస్తున్నారు. తెలంగాణ ప్రాంతం నుంచి 35,315 క్యూసెక్కుల నీటిని జల విద్యుత్ కోసం వినియోగిస్తున్నారు. ఈ ప్రాంతం 16.732 మిలియన్ల యూనిట్ ను ఉత్పత్తి చేస్తున్నారు. గత జూలై నెల 4వ తేదీన ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు శ్రీశైలం జలాశయం నుంచి గంగ హారతి చేపట్టి కిందకి నీరు విడుదల చేశారు. తిరిగి రెండవసారి జూలై 20వ తేదీన 8 గేట్ల ఎత్తి కిందికి నీరు వదిలారు. ముచ్చటగా మూడోసారి ఆగస్టు నెలలో 12 వ తేదీన 10 రేడియల్ క్రస్ట్ గేట్లను 18 అడుగుల మేర ఎత్తి సాగరకు నీరు వదిలారు.నాలుగో సారి ఆగస్టు 29వ తేదీన 10 క్రస్ట్ గేట్లు 18 అడుగులు ఎత్తారు. ఐదో సారి తిరిగి ఈనెల 13వ తేదీన ఏడు గేట్ల ద్వారా సాగర్‌కు నీరు విడుదల చేశారు. తిరిగి ఆరోసారి ఆదివారం పది రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా పది అడుగుల మేర 2,73,410 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కు వదులుతున్నారు. పది రేడియల్ క్రస్ట్ గేట్లెత్తడంతో పర్యాటకుల సందడి నెలకొంది. వివిధ వచ్చిన పర్యాటకులు శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టును తిలకిస్తూ సందడి చేశారు.

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో మంత్రి లోకేష్ భేటీ ఎందుకంటే



**అమరావతి, సెప్టెంబర్ 22:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో మంత్రి నారా లోకేష్ (సోమవారం) అసెంబ్లీలో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈనెల 25వ తేదీన జరుగనున్న మెగా డీఎస్సీ కార్యక్రమానికి పవన్‌ని ఆహ్వానించారు లోకేష్. ఈ కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నామని తెలిపారు. గత అయిదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయకపోగా, మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు ప్రత్యర్థులు దాదాపు 106 కేసులు వేశారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని లోకేష్ తెలిపారు. మెగా డీఎస్సీ వల్ల ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగ టీచర్ల కలలు సాకారం అయ్యాయని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.మంత్రివర్గ ఉపసంఘం భేటీఅలాగే, అసెంబ్లీలోని లోకేష్ ఛాంబర్‌లో జీఎస్టీ సంస్కరణలపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయింది. లోకేష్ నేతృత్వంలో మంత్రులు పయ్యావుల కేశవ్, వంగలపూడి అనిత, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్ సమావేశమయ్యారు. అమల్లోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణలతో ఏపీకి కలిగే లబ్ధి, తదితర అంశాలపై మంత్రులు చర్చించారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి సామాన్యులకు కలుగుతున్న లబ్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే కార్యాచరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ అవగాహన కార్యక్రమాలు చేపడదామని లోకేష్ దిశానిర్దేశం చేశారు.

# లేడీస్ హాస్టల్‌లో అర్ధరాత్రి ఘోరం




**గుంటూరు జిల్లా :**అశోక్‌నగర్‌లో విద్యార్థిని అనుమానాస్పద రీతిలో మృతి చెందడం కలకలం రేపుతోంది.. ఏలూరుకు చెందిన కావ్య ముక్కుకి క్లిప్ పెట్టి.., నోటికి ప్లాస్టర్ వేసుకుని సూసైడ్ చేసుకుంది. అశోక్‌నగర్‌లోని లేడీస్ హాస్టల్‌లో ఆదివారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. కావ్య నిన్న రాత్రి చివరిసారిగా తల్లిదండ్రులకు ఫోన్ చేసి మాట్లాడింది. అయితే, తన కుమార్తె ఆత్మహత్య చేసుకుందనే విషయంపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. శ్రావ్య కాలేజ్ లో ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతోంది. ఈ క్రమంలోనే.. ఆమె బలవన్మరణానికి పాల్పడటం చర్చనీయాంశంగా మారింది..ఇదిలాఉంటే.. కావ్యది ఆత్మహత్యేనని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. కావ్య ఆత్మహత్యకు కారణం ఏంటన్న దానిపై దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.. ఇంజినీరింగ్ విద్యార్థిని శ్రావ్య ఆత్మహత్య ఘటనపై విచారణ చేస్తున్నామని.. పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రూమ్మేట్‌తో తనకు ఆత్మహత్య చేసుకోవాలని ఉందని శ్రావ్య చెప్పినట్లు విచారణలో తేలిందన్నారు. నోటికి ప్లాస్టర్, ముక్కుకు క్లిప్ పెట్టుకుని ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. సాధారణంగా ఇలా ఆత్మహత్య చేసుకోవడం కష్టం.. కానీ శ్రావ్య అలాగే ఆత్మహత్య చేసుకుందని.. సీసీ ఫుటేజ్ పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు. కాగా.. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# విజయవాడ ఉత్సవ్ నిర్వహణకు తొలగిన అడ్డంకులు.



**విజయవాడ :**దసరా శరన్నవరాత్రుల సందర్భంగా నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్‌కు ఆలయ భూములు వినియోగించుకుండా చూడాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. అవి వ్యవసాయ భూములైతే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత ఆలయ అధికారులు చూసుకుంటారని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇందులో మూడో వ్యక్తి అభ్యంతరాలు ఏంటని ప్రశ్నించింది.విజయవాడ సమీపంలోని గొల్లపూడిలో గొడుగుపేట శ్రీవేంకటేశ్వర స్వామి భూములను దేవాదాయ శాఖ ఇప్పటికే 56 రోజులకు గానూ విజయవాడ ఉత్సవన్ నిర్వాహకులైన సొసైటీ ఫర్ వైబ్రెంట్‌కు ఏపీ ప్రభుత్వం లీజుకు ఇచ్చింది. దీనికి సంబంధించిన మొత్తాన్ని దేవస్థానానికి ఉత్సవ్ నిర్వాహకులు చెల్లించారు. అయితే దేవాదాయ భూములను వ్యవసాయేతర అవసరాలకు ఉపయోగించడంపై ఇటీవల ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారించిన సింగిల్ బెంచ్.. విజయవాడ ఉత్సవ్‌పై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. దీనిపై నిర్వాహకులు మళ్లీ న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై సీజే ధర్మాసనం స్టే విధించింది. దీంతో హైకోర్టు ఉత్తర్వులపై జోక్యం చేసుకోవాలని పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించాడు. ఆ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది.ఆలయ భూములను కమర్షియల్‌గా వినియోగిస్తున్నారని విచారణ సందర్భంగా పిటిషనర్ న్యాయవాది తెలిపారు. వ్యవసాయ భూములను ఎగ్జిబిషన్ పేరుతో వాడటం నిబంధనలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఎవరికీ సమస్యలు లేవని, కలెక్టర్‌ఏర్పాటైన సొసైటీ ఆ భూముల నిర్వహణ చూస్తోందని ప్రభుత్వం తరఫు న్యాయవాది ఆదినారాయణ తెలిపారు.

# గ్రంథాలయాల అభివృద్ధిపై స్పందించిన మంత్రి లోకేశ్



**అమరావతి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు కొనసాగుతున్నాయి. వ్యవసాయ రంగంతో పాటు పలు కీలక అంశాలపై చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధిపై శాసనసభ సభ్యులు మండలి బుద్ద ప్రసాద్ ప్రశ్నించారు. ఈ విషయంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. సెంట్రల్ లైబ్రరీ గురించి కూడా ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడిన విషయాన్ని పేర్కొన్నారు. స్పీకర్ కోరినట్టు వరల్డ్ క్లాస్ లైబ్రరీ ఉండాలని అన్నారు. కేవలం మౌలిక వసతులు మాత్రమే కాకుండా మ్యానుస్క్రిప్ట్స్‌ను కూడా డెవలప్ చేయాలని అన్నారు. ఏపిలో లైబ్రరీల కోసం శోభా డెవలపర్స్ 100 కోట్లు ఇచ్చారన్నారు. అనేక గ్రేడ్, జిల్లా లైబ్రరీలు ఉన్నాయని అన్నారు. అయితే, నేటి నుండి 24 నెలలు టార్గెట్ పెట్టుకుని సెంట్రల్ లైబ్రరీని ప్రారంభిద్దామని తెలిపారు. ఆయా లైబ్రరీల్లో మినిమమ్ బుక్స్ అన్నీ ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. అన్ని లైబ్రరీలు ఇంటిగ్రేడ్ చేసి ఒక యాప్ ద్వారా వివరాలు ఇంట్లోనే కుర్చోని తెలుసుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. 100 రోజుల్లో ఈ యాప్‌ను కూడా ప్రారంభిస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారుజిల్లా గ్రంథాలయాలు 13 ఉన్నాయని, మరో 26 జిల్లా గ్రంథాలయాలను కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. సెస్‌ను నేరుగా గ్రంథాలయాల అకౌంట్‌లో వేసేలా డిప్యూటీ సీఎం, మంత్రి నారాయణతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని అన్నారు. లైబ్రరీలకు స్టార్ రేటింగ్ ఇచ్చే విధానన్ని కూడా తీసుకొస్తామని తెలిపారు. కులం, మతం, ప్రాతాలకు అతీతంగా అందరూ కలసి ఒక చోట చేరే ప్రాంతం లైబ్రరీ అని వ్యాఖ్యానించారు. పిల్లల్లో పుస్తకాలు చదవాలి అనే అలవాటు వస్తే ఫోన్లుకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. పుస్తక పఠనం వల్ల ఎంత మార్పు వస్తుందో దేవాన్ష్‌లో తాను చూశానని అన్నారు. చిన్నప్పుడు తాను లైబ్రరీకి వెళ్లే వాడినని గుర్తు చేసుకున్నారు. తన తనయుడు దేవాన్ష్ ఎప్పుడూ పుస్తకాలు చదువుతాడని తెలిపారు. బ్రాహ్మణి లండన్‌లో అయిదు పుస్తకాలు కొంటే వాటిని అయిదు రోజుల్లో దేవాన్ష్ చదివేశాడని అన్నారు.ఇక 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలు ఉండాలని మంత్రి లోకేశ్ అన్నారు. మోడల్ లైబ్రరీ మంగళగిరిలో పెడుతున్నామని చెప్పారు. స్పీకర్‌ను లైబ్రరీ ప్రారంభోత్సవానికి పిలుస్తామని చెప్పారు. ఎండాకాలం సెలవుల్లో ఎలాంటి యాక్టివిటీస్ పెట్టాలనే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నా మని అన్నారు. పిల్లలతో కార్టూన్ మేకింగ్ యాక్టివిటీ చేయించాల నుకుంటున్నట్టు తెలిపారు. గతంలో గ్రాంథాలయాలను నిర్లక్ష్యం చేశారని విమర్శలు చేశారు. అయితే, సభికుల సూచనలతో లైబ్రరీలను దేశానికి మోడల్‌గా చేయాలంటున్నట్టు తెలిపారు.

# ఏపీ మెట్రో రైలు టెండర్లపై కీలక నిర్ణయం



**అమరావతి:** విజయవాడ, విశాఖ మెట్రో రైల్ టెండర్లలో పాల్గొనేందుకు జాయింట్ వెంచర్స్‌కు అవకాశం ఇస్తున్నట్లు ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ ఎన్పీ రామకృష్ణా రెడ్డి తెలిపారు. గరిష్టంగా 3 కంపెనీలు కలిసి జేవీగా టెండర్లు వేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రీ-బిడ్ మీటింగ్‌కు హాజరైన కాంట్రాక్ట్ సంస్థల నుంచి వచ్చిన వినతిపై ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ మేరకు ఆయన (సోమవారం) మీడియాతో మాట్లాడారు..ఈ నిర్ణయం వల్ల ఎక్కువ కంపెనీలు టెండర్లలో పాల్గొనే అవకాశం ఉంటుందని ఎండీ ఎన్పీ రామకృష్ణా రెడ్డి స్పష్టం చేశారు. పనులను చిన్న చిన్న ప్యాకేజీలుగా విభజించడం వల్ల ప్రాజెక్ట్ ఆలస్యం కావడంతో పాటు నిర్మాణ వ్యయం భారీగా పెరిగిపోతుందని తెలిపారు. ఇతర మెట్రో ప్రాజెక్ట్‌ల అధ్యయనం తర్వాత పనులను చిన్న ప్యాకేజిలుగా విభజించకూడదని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు.రెండు ప్రాజెక్టులు రికార్డ్ టైమ్‌లో పూర్తి చేసి నిర్మాణ వ్యయం తగ్గించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఫేజ్ -1 విశాఖలో 46.23 కి.మి, విజయవాడలో 38 కి.మిల మెట్రో సివిల్ పనులకు అంతర్జాతీయ టెండర్లు పిలిచామని చెప్పారు. విశాఖ మెట్రో టెండర్లకు అక్టోబర్ 10, విజయవాడ మెట్రో టెండర్లకు అక్టోబర్ 14వ తేదీల వరకు గడువు పొడిగించినట్లు రామకృష్ణా రెడ్డి వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా మెట్రో రైలు మంజూరైన సంగతి తెలిసిందే. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేదు కాబట్టి విశాఖ మెట్రో రైలుకు వంద శాతం నిధులు ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీనిపై కేంద్ర పెద్దలు తర్జనభర్జన పడుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం నుంచి గ్రీన్‌సిగ్నల్ లభించేంత వరకూ ప్రాజెక్టును పెండింగ్‌లో ఉంచకుండా ముందుకు నడిపించాలని రాష్ట్ర ప్రభుత్వం అమరావతి మెట్రో రైలు కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా మొదటి దశ పనులకు టెండర్లను ఆహ్వానించింది.

# దుర్గమ్మను దర్శించుకున్న హోంమంత్రి.



**విజయవాడ, సెప్టెంబర్ 22:** ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నారు. తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. హోంమంత్రి వంగలపూడి అనిత దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రికి ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. దసరా ఉత్సవ ఏర్పాట్లపై క్యూ లైన్లో భక్తులను అడిగి తెలుసుకున్నారు మంత్రి. దర్శనానంతరం హోంమంత్రి అని మీడియాతో మాట్లాడుతూ.. శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.దుర్గమ్మ దయ అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాల ఏర్పాట్లు చాలా బాగున్నాయన్నారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌కు శక్తి, మంచి ఆరోగ్యం ఇవ్వాలని దుర్గమ్మను కోరుకున్నట్లు చెప్పారు. ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వం మరో 20 ఏళ్ల పాటు ఉండాలని దుర్గమ్మను కోరుకున్నాట్లు తెలిపారు. రాష్ట్రంపై సైకోల కళ్ళు పడకూడదని దుర్గమ్మను వేడుకున్నానని హోంమంత్రిర వంగలపూడి అనిత పేర్కొన్నారు.సామాన్య భక్తులకే పెద్దపేట: మంత్రి ఆనం%మరోవైపు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి కూడా దుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దుర్గమ్మ వారి దర్శనం ఘనంగా జరిగిందన్నారు. అమ్మవారి దర్శనాలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల అనుసరం ఉత్సవాలకు ఏర్పాట్లు మంచిగా చేశారని చెప్పుకొచ్చారు. వర్షాలు పడటం శుభ పరిణామన్నారు. 11 రోజుల పాటు ఉత్సవాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని.. అన్ని శాఖల సమన్వయంతో దసరా ఉత్సవాలు జరుగుతున్నా యని చెప్పారు. తొలి రోజు కాస్త ఒత్తిడి ఉంటుందని.. భక్తులు అందరికీ బంగారు వాకిలి వరకే దర్శనం ఏర్పాటు చేశారన్నారు. వీఐపీలకు టైమ్ స్లాట్ ఏర్పాటు చేశామన్నారు.సామాన్య భక్తులకు పెద్ద పీట వేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఉత్సవాలో పాల్గొనే అధికారులు అందరూ సంప్రదాయ దుస్తులోనే విధులు నిర్వహించాలని చెప్పారు. అన్నప్రసాదం, లడ్డు కౌంటర్ లో ఎటువంటి ఇబ్బంది లేదని తెలియజేశారు. భక్తుల అభిప్రాయం తీసుకున్నామని.. అందరూ సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. 29వ తేదీ రాష్ట్ర ప్రభుత్వం తరుపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. అందుకు తగిన ఏర్పాట్లు కూడా పరిశీలించటం జరిగిందని అన్నారు. విజయవాడ ఉత్సవ్‌కు ఇంద్రకీలాద్రిపై జరిగే ఉత్సవాలకు ఎటువంటి ఇబ్బంది లేదని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

# టిడ్కో ఇళ్ల పరిస్థితిపై అసెంబ్లీలో మంత్రి నారాయణ



అమరావతి, సెప్టెంబర్ 22: ఏపీ అసెంబ్లీల్లో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలో టిడ్కో ఇళ్ల పరిస్థితిపై పలువురు ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. వచ్చే జూన్ నెలాఖరులోపు 2,61,640 టిడ్కో ఇళ్లను పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఎక్కడైనా పూర్తయిన ఇళ్లను ప్రతి శనివారం లబ్దిదారులకు అప్పగించాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలిచ్చామని అన్నారు. మొత్తం ఇళ్ల నిర్మాణంతో పాటు మౌళిక వసతులకు, కాంట్రాక్టర్ల పెండింగ్ బకాయిలకు కలిపి రూ.7280 కోట్లు అవసరమన్నారు.ఈ నిధులను హడ్కో ద్వారా, వివిధ బ్యాంకుల నుంచి లోన్‌లు సేకరిస్తున్నట్లు వెల్లడించారు. 2014-19లో కేంద్ర ప్రభుత్వం 7,01,481 టిడ్కో ఇళ్లను ఏపీకి కేటాయించిందని గుర్తుచేశారు. వీటిలో 5 లక్షల ఇళ్ల నిర్మాణానికి పాలనా అనుమతులు తీసుకుని టెండర్లు పిలిచామన్నారు. గత ప్రభుత్వం వీటిని 2,61,640 కు తగ్గించడమే కాకుండా...ఇళ్లను కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. అంటే మొత్తంగా 4,39,841 ఇళ్లను రద్దు చేసేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లలో అనేక అవకతవకలకు పాల్పడిందని మంత్రి ఆరోపించారు. 39,520 మంది లబ్దిదారులకు అర్హత లేదని పక్కన పెట్టేసిందన్నారు. ఇళ్లకు పార్టీ రంగులు వేసి కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా ఇవ్వలేదని సభలో తెలిపారు. ఇళ్లు ఇవ్వకుండానే లబ్దిదారుల పేరు మీద బ్యాంకు లోన్‌లు తీసుకుందని మండిపడ్డారు. ఈ లోన్‌లు చెల్లించేందుకు ఈ ప్రభుత్వం రూ.140 కోట్లు బ్యాంకు లకు చెల్లించిందని మంత్రి నారాయణ సభలో వెల్లడించారు.

# రైతులను ఐదేళ్లు పట్టించుకోలేదు



**అమరావతి, సెప్టెంబర్ 22 :** అసెంబ్లీలో వ్యవసాయ రంగంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు సమాధానం ఇచ్చారు. ఎరువులు, యూరియా సమస్యల ను అధిగమించామని తెలిపారు. యూరియాపై రైతులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదని చెప్పుకొచ్చారు. 7.86 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంచామని తెలిపారు.ఇప్పటికే 6.90 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామని స్పష్టం చేశారు. ఇంకా 97 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి సిద్ధంగా ఉందని వెల్లడించారు. రైతు సేవా కేంద్రాల్లో 70 శాతం యూరియా పంపిణీ చేస్తున్నా మని వివరించారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రబీపంటకు పైసా కూడా బీమా ఇవ్వలేదని విమర్శించారు.డ్రిప్, స్ప్రింక్లర్ల వినియోగంలో కేంద్రం మనకు అవార్డు ఇచ్చిందని గుర్తుచేశారు. డ్రిప్, స్ప్రింక్లర్లు కావాలని కోరిన వారికి 24 గంటల్లోగా ఇస్తున్నామని తెలిపారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని అన్నదా తలు అనేక ప్రాంతాల్లో నానో యూరియా వాడి అధిక దిగుబడు లు తెస్తున్నారని చెప్పుకొచ్చారు. ఐదేళ్లపాటు జగన్ ప్రభుత్వం వ్యవసాయశాఖకు పట్టించకోలే దని ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వ ంలో వ్యవసాయశాఖకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల రూపాయి కూడా వాడలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర పథకాలన్నీ వాడుకు ంటున్నామని ఉద్ఘాటించారు. రైతులకు అన్ని రకాలుగా మేలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# టీ20ల్లో చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ




ఆసియా కప్‌లో భారత్ జైత్రయాత్ర కొనసాగుతున్నది. సూపర్-4లో పాకిస్థాన్‌ను 6 వికెట్ల తేడాది మట్టికరిపించింది. దాయాది నిర్దేశించిన 172 పరుగుల లక్ష్యాన్ని మరో 7 బాల్స్ మిగిలి ఉండగానే ఛేదించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ , శుభ్‌మన్ గిల్ టీమ్‌ఇండియాకు మంచి ఓపెనింగ్ ఇచ్చారు. అభిషేక్ శర్మ ఫోర్లు, సిక్సులతో పాక్ బౌలర్లను ఓ ఆటాడుకున్నాడు. ఈ క్రమంలో టీ20ల్లో తక్కువ బాల్స్‌లో 50 సిక్సులు కొట్టిన బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. కేవలం 331 బంతుల్లోనే 50 సిక్సులు బాదిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు ఆ రికార్డు వెస్టిండీస్ ఆటగాడు ఈవిన్ లూయిస్ పేరుపై ఉన్నది. అతడు 366 బంతుల్లో ఈ ఫీట్ సాధించాడు. మూడో స్థానంలో ఆండ్రే రస్సెల్ ఉండగా, హజ్రతుల్లా జాజై (అఫ్గానిస్థాన్), టీమ్‌ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 350 బంతుల్లో 50 సిక్సులు కొట్టిన వారి జాబితాలో నాలుగు, ఐదో స్థానాల్లో ఉన్నారు. ఇక ఈ మ్యాచ్‌లో 39 బంతుల్లోనే 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 74 రన్స్ చేసిన అభిషేక్ మరో రికార్డును కూడా సొంతం చేసుకున్నాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే సిక్సర్ బాదాడు. దీంతో అంతర్జాతీయ టీ20ల్లో రెండుసార్లు తొలి బంతికే క్స్‌లు బాదిన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

# భారత్ - పాకిస్తాన్ మ్యాచ్‌లో అభిషేక్ , రౌఫ్ వాగ్వాదం



దుబాయ్‌లో ఆదివారం జరిగిన ఆసియా కప్ మ్యాచ్‌లో భారత్ మరోసారి పాకిస్తాన్‌పై ఘన విజయం నమోదు చేసింది. ఈ క్రమంలోనే భారత ఓపెనర్ అభిషేక్ శర్మ, పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హరీస్ రౌఫ్‌తోజరిగిన వాగ్వాదంపై మౌనం వీడాడు. అలాగే, ఈ మ్యాచ్‌లో భారతవైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కి కూడా సపోర్ట్ చేశాడు. ఈ ఉద్వేగభరిత మ్యాచ్‌లో భారత్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. అసలు ఏం జరిగిందో ఓసారి చూద్దాం.కవ్వించే ప్రయత్నంభారత్ పాకిస్థాన్ మ్యాచ్‌లో ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. షహీన్ అఫ్రిదీ బౌలింగ్‌లో వరుసగా రెండు బౌండరీలు కొట్టిన శుభమన్ గిల్, అతని స్లెడ్జింగ్‌కు స్పందిస్తూ వెళ్లి బంతి తెచ్చుకో అంటూ వ్యంగ్యంగా చెప్పాడు. తర్వాత రౌఫ్ బౌలింగ్‌కు వచ్చినప్పుడు, తన బంతులతో భారత ఓపెనర్లను కవ్వించే ప్రయత్నం చేశాడు. ఓ దశలో అభిషేక్ శర్మ..హారిస్ రౌఫ్ ఒకరికొకరు వాగ్వాదం తీవ్రమవుతున్న సమయంలో అంపైర్లు వచ్చి పరిస్థితి నియంత్రణలోకి తెచ్చారు. ఈ ఉద్రిక్త పరిస్థితుల్లోనూ భారత ఆటగాళ్లు సంయమనం కోల్పోకుండా భాగస్వామ్యం భారత్‌కు శుభారంభాన్ని లక్ష్యాన్ని ఈజీగా పూర్తి చేశారు.అభిషేక్ శర్మ సంచలన ఇన్నింగ్‌అభిషేక్ శర్మ తన బ్యాట్‌తో పాకిస్తాన్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 39 బంతుల్లో 74 పరుగులు చేసి, ఐదు సిక్సర్లు, ఆరు ఫోర్లతో మైదానాన్ని హోరెత్తించాడు. అతని విధ్వంసక ఇన్నింగ్స్ భారత్‌కు లక్ష్యాన్ని సులభంగా ఛేధించేందుకు దోహదపడింది. అభిషేక్‌తో పాటు శుభ్‌మన్ గిల్ కూడా ఓపెనింగ్‌లో అద్భుతంగా ఆడాడు. వీరిద్దరి భాగస్వామ్యం భారత్‌కు శుభారంభాన్ని అందించింది. ఈ ప్రదర్శనతో అభిషేక్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సొంతం చేసుకున్నాడ .అభిషేక్ శర్మ స్పందనపాకిస్తాన్ ఆటగాళ్ల వైఖరి తనను మరింత పట్టుదలతో ఆడేలా ప్రేరేపించిందని మ్యాచ్ అనంతరం అభిషేక్ శర్మ తెలిపాడు. పాక్ ఆటగాళ్లు అనవసరంగా మాతో వాగ్వాదం చేశారని, అది తనకు అస్సలు నచ్చలేదన్నాడు. అందుకే మా జట్టును గెలిపించాలని మరింత కసితో ఆడినట్లు చెప్పాడు. తాను, శుభ్‌మన్ గిల్ స్కూల్ రోజుల నుంచి కలిసి ఆడుతున్నాం. మేము ఒకరికొకరు అనుబంధంతో బ్యాటింగ్ చేస్తాం. ఈ రోజు మా రోజు. గిల్ కూడా పాకిస్తాన్ ఆటగాళ్ల మాటలకు తన బ్యాట్‌తో సమాధానం ఇచ్చాడని, అది చాలా నచ్చిందని పేర్కొన్నాడు.

# వరల్డ్ కప్ ఆరంభ వేడుకల్లో అస్సాం సింగర్‌కు నివాళి



స్వదేశంలో మరో 9 రోజుల్లో మహిళల వన్డే ప్రపంచ కప్ మొదల్వనుంది. సెప్టెంబర్ 30న ఆరంభ వేడుకల అనంతరం మెగా టోర్నీ షురూ కానుంది. ఈ సందర్భంగా దివంగత సింగర్ జుబిన్ గార్గ్‌కు నివాళులు అర్పించనుంది బీసీసీఐ. ఈ విషయాన్ని ఆదివారం సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించాడు. ఇటీవలే సింగపూర్‌లో స్కూబా డైవింగ్ ప్రమాదంలో జుబీన్ మరణించిన విషయం తెలిసిందే'అస్సాం గాయకుడు జుబిన్ గార్గ్ అకాల మరణంతో ఆ రాష్ట్ర ప్రజలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈశాన్య ప్రాంతంలో ప్రముఖ వ్యక్తుల్లో ఒకరైన జుబిన్‌ను గౌరవించాలనుకుంటున్నాం. అందుకే.. మహిళల వన్డే వరల్డ్ కప్ ఆరంభ వేడుకల సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించాలనుకుంటున్నాం. ఈ మేరకు అస్సాం క్రికెట్ సంఘం, భారత క్రికెట్ నియంత్రణ మండలి మధ్య అవగాహన కుదిరింది. తద్వారా జుబిన్‌ను గౌరవించడమే కాకుండా ఆయనకు నివాళులు అర్పిస్తాం' అని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ పేర్కొన్నాడు. వరల్డ్ కప్ ఆరంభ పోరులో ఆతిథ్య జట్లు భారత్, శ్రీలంక తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు ముందు 40 నిమిషాల పాటు జుబిన్ స్మారక కార్యక్రమం జరుగనుంది. అలానే బాలీవుడ్ సింగర్ శ్రేయా ఘోషల్ తన మధురమైన గాత్రంతో అభిమానులను రంజింపజేయనుంది.

# బీసీసీఐ అధ్యక్షుడిగా మిథున్ మన్హాస్

- ముగిసిన నామినేషన్ల గడువు
- బరిలో ఢిల్లీ మాజీ క్రికెటర్ ఒక్కడే
- ఏజీఎంలో అధికారిక ప్రకటన




**ముంబై:** బీసీసీఐ తదుపరి అధ్యక్షుడెవరన్న ఉత్కంఠకు తెరపడింది. ఢిల్లీ జట్టు మాజీ కెప్టెన్ మిథున్ మన్హాస్ ప్రపంచ అత్యధిక ధనిక క్రికెట్ బోర్డు చీఫ్ కానున్నాడు. బీసీసీఐ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలుకు ఆదివారం మధ్యాహ్నంతో గడువు ముగిసింది. అయితే మన్హాస్ ఒక్కడే నామినేషన్ వేయడంతో అతడి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. న్యూఢిల్లీలో శనివారం బీసీసీఐ పెద్దల సమావేశం జరిగింది. ఐసీసీ చీఫ్ జైషా, బీసీసీ కార్యదర్శి దేవ్‌జీత్ సైకియా, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, ఢిల్లీ క్రికెట్ సంఘం అధ్యక్షుడు రోహన్ జైట్లీ తదితరులు ఈ భేటీకి హాజరయ్యారు. ఈ సమావేశంలో మిథున్ పేరును ఖరారుచేసినట్టు సమాచారం. ఆ మేరకు అతడు నామినేషన్ దాఖలు చేశాడు.. ఇక..వచ్చే ఆదివారం ముంబైలో జరిగే బీసీసీఐ ఐసీసీ చీఫ్ జైషా, బీసీసీ కార్యదర్శి దేవ్‌జీత్ సైకియా, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, ఢిల్లీ క్రికెట్ సంఘం అధ్యక్షుడు రోహన్ జైట్లీ తదితరులు వార్షిక సాధారణ సమావేశం సందర్భంగా బోర్డులో మిగిలిన మరికొన్ని కీలక పదవులను కూడా భర్తీ చేస్తారట. భారత మాజీ ఆటగాడు, కర్ణాటక క్రికెట్ సంఘం అధ్యక్షుడు రఘురామ్ భట్ బోర్డు చీఫ్ పదవికి చివరి నిమిషం వరకూ పోటీపడ్డాడు. కానీ బోర్డు పెద్దలు నచ్చజెప్పడ ంతో అతడు రేస్‌నుంచి వైదొలగినట్టు సమా చారం. దాంతో రఘురామ్ భట్ బీసీసీఐ కోశా?ధికారి పదవికి నామినేషన్ దేవజీత్‌సైకియాకార్యదర్శిగా కొనసాగనున్నాడు.

# మార్కెట్‌కు హెచ్-1బీ సెగ ఐటీ, స్థిరాస్తి రంగాల్లో అమ్మకాల ఒత్తిడి





ఈ వారం దేశీయ స్టాక్ మార్కెట్లను హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నిర్ణయం గట్టిగానే ప్రభావితం చేయవచ్చనిపిస్తున్నది. ముఖ్యంగా భారతీయ ఐటీ రంగ సంస్థల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోవచ్చని మెజారిటీ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీంతో లాభాల స్వీకరణకు ఆస్కారం ఉందనే చెప్పవచ్చు. నిజానికి సూచీల అప్‌ట్రెండ్‌కు గతవారం చివరి రోజునే బ్రేకులుపడ్డాయి. మదుపరులు అమ్మకాలకే పెద్దపీట వేశారు. అయినప్పటికీ అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారంలోనూ సూచీలు పుంజుకున్నాయి. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్‌ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 721.53 పాయింట్లు పెరిగి 82,626.23 వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ) సూచీ నిఫ్టీ సైతం 213.05 పాయింట్లు కోలుకుని 25,327.05 దగ్గర నిలిచింది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వీసాల నిర్ణయంతో ఈ వారం మార్కెట్లపై సెల్లింగ్ ప్రెషర్ ఉండవచ్చన్న అంచనాలైతే వినిపిస్తున్నాయి. ఇక ఎప్పట్లాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలు ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 25,000 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,800 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 25,600-25,800 స్థాయికి వెళ్లవచ్చని కూడా ఎఫ్‌ఎంసీజీ, క్యాపిటల్ గూడ్స్, ఆటో రంగ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించవచ్చు. గమనిక: స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

# ఓ మదుపరి మేలుకో.. పరిస్థితులకు తగ్గట్టు మారకపోతే ఉనికే ప్రశ్నార్థకం




మన దేశంలో మధ్యతరగతి ప్రజానీకమే ఎక్కువ. ప్రతీ విషయంలో సర్దుకుపోయే వైఖరి.. అరకొర సదుపాయాలతో సహజీవనం కోరికల్ని చంపుకుంటూ ఆశల పల్లకిలో విహరించే మనస్తత్వం.. ఇవీ ఓ భారతీయ సగటు మధ్యతరగతి మనిషి గురించి చెప్పాలంటే గుర్తుకొచ్చే మాటలు. అయితే మారుతున్న పరిస్థితులకు తగ్గట్టు మనమూ మారకపోతే మన ఉనికే ప్రశ్నార్థకమయ్యే ప్రమాదమున్నది. అందుకే మిడిల్ క్లాస్ ఇన్వెస్టర్లు మేల్కోవాల్సిన సమయం ఆసన్నమైం దని అంటున్నారు ఆర్థిక నిపుణులు. సేఫ్ గేమ్ వద్దు. మధ్యతరగతి మదుపరులు ఎప్పుడూ సేఫ్ గేమ్‌కే మొగ్గుచూపుతారు. అయితే దీనివల్ల రాబడులకున్న మార్గాలు పరిమితమవుతాయని ఎక్స్‌పర్ట్స్ హెచ్చరిస్తున్నారు. రక్షణాత్మక పెట్టుబడులు, వృద్ధిలేని ఆస్తులతో ఒరిగేదేమీ లేదని హెడ్జ్ ఫండ్ మేనేజర్, ఫిన్‌ఫ్లుయెన్సర్ అక్షత్ శ్రీవాత్సవ మాట. ఈ రకమైన ధోరణితో సంపద నెమ్మదిగా, మనకు తెలియకుండానే కరిగిపోతుందని చెప్తున్నారు. నిజానికి చాలామంది తమ ఆదాయం పెరగగానే సురక్షిత పెట్టుబడి సాధనాలను ఎంచుకుని బ్యాడ్ ఇన్వెస్టింగ్‌కు బీజం వేస్తున్నారన్నది శ్రీవాత్సవ అభిప్రాయం. ఈక్విటీల్లోకి రావాలిస్టాక్ మార్కెట్ పెట్టుబడులు తీవ్ర ఆటుపోట్లకు లోబడి ఉన్నప్పటికీ.. దీర్ఘకాలంలో మెరుగైన రాబడులనే అందిస్తాయని మెజారిటీ మార్కెట్ విశ్లేషకులు చెప్తున్నారు. కాబట్టి ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల్లో అత్యధిక భాగం పీఎఫ్‌లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఒకటికి మించి ఇండ్ల కొనుగోళ్లు ఇతరత్రా సంప్రదాయ మదుపు మార్గాలకే కేటాయించవద్దని సూచిస్తున్నారు. మార్కెట్‌లో ఇప్పుడున్న పరిస్థితులనుబట్టి 80 శాతందాకా స్మార్ట్, రిస్క్ ఆధారిత పెట్టుబడులకు ధైర్యం చేయవచ్చని అంటున్నారు. అయితే అందుకు తగ్గట్టుగా కట్టుదిట్టమైన ప్రణాళికలు కావాలి. ఉదాహరణకు సంపన్నులు ట్యాక్స్‌లను ఏ మార్చుకుంటున్నారో పరిశీలించవచ్చు. ఆయా పెట్టుబడులతో పన్ను చెల్లింపులను బాగా తగ్గించేసుకుంటారు. కానీ మధ్యతరగతి వర్గాలు పొదుపును, పెట్టుబడిని విస్మరించి గుడ్డిగా ప్రణాళికలుంటే ట్యాక్స్‌లనూ ఇన్వెస్ట్‌మెంట్స్ వైపునకు మళ్లించుకోవచ్చన్నది నిపుణుల సలహా. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తే విజ యం ఖాయమే. ఇందుకు వెల్త్ మేనేజ్‌మెంట్, ట్రేడ్ ఎక్స్‌పర్ట్స్‌ను సంప్రదించడం తెలివైన పని. అనుభవం లేకుండా ముందుకెళ్తే నష్టాలు ఎదురుకావచ్చు మరి. గుర్తుంచుకోండి.. పిల్లల చదువు, పెండ్లిళ్లు, జీవిత-ఆరోగ్య బీమా, ఆరోగ్య సమస్యలు, రిటైర్మెంట్ అనంతర జీవితం అన్నింటినీ దృష్టిలో పెట్టుకొని చక్కని రోడ్‌మ్యాప్‌ను చిన్న వయసులోనే వేసుకుంటే సత్ఫలితాలుంటాయి. ఉద్యోగ జీవితం ప్రారంభమైన దగ్గర్నుంచే పెట్టుబడులకు పెద్దపీట వేయాలి. ఎంత తక్కువ వయసులో బీమాను తీసుకుంటే అంత ఎక్కువ లాభం ఉంటుంది.

# అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పిన పతంజలి ఫుడ్స్




పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ తన ఉత్పత్తుల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొన్ని వస్తువులపై ని తగ్గించిందని, ఇప్పుడు వినియోగదారులు పూర్తి ప్రయోజనాన్ని పొందుతారని కంపెనీ పేర్కొంది. కొత్త ధరలు సెప్టెంబర్ 22 నుండి అమల్లోకి వస్తాయి. ఆహారం, పానీయాల నుండి మందులు, సబ్బులు, నూనెలు, సౌందర్య ఉత్పత్తుల వరకు ప్రతిదీ ఇందులో ఉన్నాయి. దీంతో పతంజలి ఉత్పత్తులు ఇప్పుడు మరింత చౌకగా మారనున్నాయి. ఆహార పదార్థాలు అందుబాటు ధరల్లోకి. మీరు పతంజలి సోయా ఉత్పత్తులను ఉపయోగిస్తే, ఇప్పుడు మీకు అవి తక్కువ ధరకే దొరుకుతాయి. న్యూట్రెలా, సోయుమ్ బ్రాండ్ల 1 కిలో ప్యాక్‌ల ధర 10 నుండి 20 రూపాయలు తగ్గింది. బిస్కెట్లు కూడా చౌకగా మారాయి. మిల్క్ బిస్కెట్లు, మేరీ బిస్కెట్లు, కొబ్బరి కుకీలు, చాక్లెట్ క్రీమ్ బిస్కెట్లు అన్నీ 50 పైసలు తగ్గి 3 రూపాయలకు చేరుకున్నాయి. పిల్లలు ఇష్టపడే ట్విస్టీ టేస్టీ నూడుల్స్, అట్టా నూడుల్స్ ధరలు కూడా తగ్గాయి. ఇప్పుడు ఇవి కూడా 1 రూపాయి వరకు తక్కువ ధరకు లభిస్తాయి. పతంజలి దంత్ కాంతి టూత్‌పేస్ట్ ఇప్పుడు 14 రూపాయలు తక్కువకు లభించనుంది. గతంలో 120 రూపాయలుగా ఉన్న దీని ధర ఇప్పుడు 106 రూపాయలకు తగ్గించారు. అడ్వాన్స్‌డ్, ఓరల్ జెల్ వంటి ఇతర దంత్ కాంతి రకాలు కూడా తక్కువ ధరకే అందుబాటులో ఉన్నాయి. కేశ్ కాంతి షాంపూ, ఆమ్లా హెయిర్ ఆయిల్ కూడా తగ్గించబడ్డాయి. షాంపూ ధర 11 నుండి 14 రూపాయలు తగ్గింది, నూనె దాదాపు 6 రూపాయలు తగ్గింది. ఆయుర్వేద ఉత్పత్తులపై..పతంజలి ఆయుర్వేద, ఆరోగ్య ఉత్పత్తులైన ఆమ్లా జ్యూస్, గిలోయ్ జ్యూస్, కాకరకాయ-జామున్ జ్యూస్, బాదం పాక్ ధరలను కూడా తగ్గించారు. 1 కిలోల చ్యవన్‌ప్రాష్ ప్యాక్ ఇప్పుడు రూ.337లకే అందుబాటులో ఉంటుంది. నెయ్యి ధర కూడా గణనీయంగా తగ్గించారు. గతంలో రూ.780 ఖరీదు చేసే 900 మి.లీ ఆవు నెయ్యి ప్యాక్ 450 మి.లీ ప్యాక్ కూడా సుమారు రూ.27లకు లభించనుంది. పతంజలి వేప, కలబంద సబ్బుల ధరలు కూడా 1 నుంచి 3 రూపాయల వరకు తగ్గించారు. గతంలో 25 రూపాయలు ఖరీదు చేసే సబ్బులు ఇప్పుడు 22 రూపాయలకు అందుబాటులో ఉన్నాయి. చిన్న ప్యాక్‌లు కూడా ఇప్పుడు కేవలం 9 రూపాయలకే అందుబాటులో ఉన్నాయి. సరైన ధరకు మంచి ఉత్పత్తులు..ప్రభుత్వం పన్నులను తగ్గించడంతో వాటి పూర్తి ప్రయోజనాన్ని తమ కస్టమర్లు పొందేలా చూసుకోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పతంజలి ఫుడ్స్ తెలిపింది. సరసమైన, స్వచ్ఛమైన ఉత్పత్తులను అందిస్తామనే తన వాగ్దానాన్ని కొనసాగిస్తామని కంపెనీ హామీ ఇచ్చింది.

# 'ఓజీ' ఈవెంట్‌లో కత్తితో సందడి చేసిన పవన్ కళ్యాణ్
## కాస్త అయి ఉంటే సెక్యూరిటీకి తగిలేదిగా



హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ 'ఓజీ' ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. వర్షం కురిసినా అభిమానుల తాకిడి ఏమాత్రం తగ్గలేదు. వేలాది మందితో స్టేడియాం కిక్కిరిసిపోయింది. పవన్ కల్యాణ్ స్టేజీపైకి కత్తిని చేతిలో పట్టుకుని మెగా స్టైల్లో వేదికపైకి ఎంట్రీ ఇవ్వడం అభిమానులకి మాంచి కిక్ ఇచ్చింది. ఫ్యాన్స్ పవన్ ఎంట్రీపై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. పవనన్నా ఎలివేషన్ ఓ రేంజ్‌లో ఉందని కామెంట్ చేస్తున్నారు.. ఈ ఎంట్రీకి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఓ వీడియోలో పవన్ కత్తిని తిప్పినప్పుడు వెనక ఉన్న సెక్యూరిటీ పర్సన్‌కి ఇంచెలో మిస్ అయింది.అది తగిలి ఉంటే కనుక పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని, కత్తులు పట్టుకొని రావడం ఏంటని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్, జనసైనికులు మాత్రం చాలా రోజుల తర్వాత పవన్ కళ్యాణ్‌ని మళ్లీ సినిమాటిక్ లుక్‌లో చూశామని, అదిరిపోయిందంతే అని కామెంట్ చేస్తున్నారు. ఇక ఈ వేడుకలో పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్స్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. సుజీత్ నాకు పెద్ద అభిమాని. కథను ముక్కలు ముక్కలుగా చెప్పినా, డైరెక్షన్‌లో మాత్రం అదరగొట్టాడు. థమన్ ఈ సినిమాకు ఇంకో హీరో లాంటివాడు. ఈ సినిమాలో నేను బాగా ఇన్వాల్వ్ అయ్యాను డిప్యూటీ సీఎం అన్న విషయమే మర్చిపోయాను," అని మాట్లాడి అభిమానులను ఆకట్టుకున్నారు పవన్ కళ్యాణ్"ఖుషి సినిమా తరువాత నా ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఒక సినిమా కోసం ఎదురుచూస్తున్నారని తెలిసింది. ఇప్పుడు అదే సినిమా ' అని చెప్పారు. ఇక సుజిత్ టీమ్ చాలా బాగుంది. ఇలాంటి టీమ్ నా మొదట్నుంచి ఉంటే నేను రాజకీయాల్లోకి వచ్చేవాడినే కాదు," అంటూ పవన్ స్పెషల్‌గా సుజీత్ టీమ్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. పవన్ కల్యాణ్ గత కొన్ని సినిమాల్లో కనిపించిన పవర్‌ఫుల్ మ్యానరిజమ్స్ %ూ+% గ్లింప్స్‌లలో కనిపించడంతో, ఫ్యాన్స్ ఈ సినిమాపై భారీగా ఆశలు పెట్టుకున్నారు. డైరెక్టర్ సుజీత్ తన స్టైల్‌కి తగ్గట్లు విజువల్స్ ప్లాన్ చేయడం, థమన్ సంగీతం మాస్ ఆడియెన్స్‌ను రీచ్ కావడం ి స్పెషల్ హైప్ తీసుకువచ్చాయి.

# మెగాస్టార్ చిరంజీవి 47 ఏళ్ల సినీ ప్రస్థానం



మెగాస్టార్ చిరంజీవి పేరు తెలుగు సినీ ఇండస్ట్రీలో చిరస్మరణీయంగా మారింది. ఆయన తన సినీ ప్రయాణాన్ని 1978లో ప్రారంభించి, 47 ఏళ్లుగా ప్రేక్షక హృదయాల్లో నిలిచిపోయారు. తన తొలి చిత్రం "ప్రాణం ఖరీదు" విడుదలై నేటికి సరిగ్గా 47 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చిరంజీవి ఒక భావోద్వేగ ట్వీట్ చేశారు. "22 సెప్టెంబర్ 1978 కొణిదెల శివ శంకర వరప్రసాద్ అనే నేను 'చిరంజీవిగా' తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యాను. అప్పటి నుంచి నన్ను అన్నయ్యగా, కొడుకుగా, కుటుంబ సభ్యుడిగా ఆదరించిన మీ అందరికీ నేను ఎప్పటికీ కృతజ్ఞుడిని. ఈ ప్రేమే నన్ను 155 సినిమాలపాటు నడిపించింది. మీ ప్రేమానురాగం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా." అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చిరంజీవి సినీ ప్రస్థానాన్ని సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు ఘనంగా గుర్తు చేసుకుంటున్నారు. చిరంజీవి ఎలాంటి సపోర్ట్ లేకుండా పరిశ్రమలోకి ప్రవేశించి, స్టార్ హీరోగా, మెగాస్టార్‌గా, తర్వాత ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు. 70 ఏళ్ల వయసులోనూ యువ హీరోలకు సమానంగా పోటీ ఇస్తూ వరుస సినిమాలు చేస్తున్నారు.ఈ 47 ఏళ్లలో చిరంజీవి ఎన్నో అవార్డులు, గౌరవాలు, అభిమానాన్ని సంపాదించారు. కానీ ఆ ప్రతిష్ఠలు తనకే కాదు, ప్రేక్షకుల ప్రేమకు ఫలంగా భావిస్తూ "అవి మీ అందరివే" అని చెప్పిన మెగాస్టార్ వినమ్రత అందరిని హత్తుకుంది.ఇక ఈ విశిష్ట ఘట్టాన్ని పురస్కరించుకుని అనే హ్యాష్‌ట్యాగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. అభిమానులు చిరంజీవి సినీ కెరీర్‌లోని గుర్తుండిపోయే సన్నివేశాలను, పాటలను, డైలాగ్‌లను షేర్ చేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. చిరంజీవి కెరీర్ ఇప్పటికీ నిలకడగా కొనసాగుతోంది. ఆయన సినీ ప్రయాణం సినీ ప్రేమికులకు ఒక గర్వకారణం. అభిమానులు కోరేది ఒక్కటే మెగాస్టార్ చిరంజీవి ఎప్పటికీ అదే ఉత్సాహంతో, అదే ఎనర్జీతో అందరినీ అలరిస్తూ కొనసాగాలి అని. ప్రస్తుతం చిరంజీవి మన శంకర్ వరప్రసాద్ గారు అనే సినిమాతో బిజీగా ఉన్నారు. ఈ సినిమాని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయబోతున్నారు. మరోవైపు విశ్వంభర చిత్రంతో పలకరించనున్నారు.

# బికినీలో తళుక్కుమన్న సాయి పల్లవి



సాధారణంగా హీరోయిన్స్ బికినీ వేయడం అనేది కామన్. ఈ రోజుల్లో చాలా మంది హీరోయిన్స్ విదేశాలకి వెళ్లినప్పుడు, బీచ్ ప్రాంతాలలో ఎంజాయ్ చేయడానికి వెళ్లినప్పుడు బికినీ వేసి సందడి చేస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే వెండితెరపై పద్ధతిగా కనిపించే భామలు ఒక్కసారి బికినీలో కనిపిస్తే ప్రేక్షకులతో పాటు వారి అభిమానులు షాక్ అవ్వడం గ్యారెంటీ. తాజాగా మలయాళ ముద్దుగుమ్మ సాయి పల్లవి బికినీలో కనిపించి పెద్ద షాక్ ఇచ్చింది. సాయి పల్లవి సినిమాల్లో ఎప్పుడూ సింపుల్‌గా, గ్లామర్‌కి దూరంగా కనిపించే హీరోయిన్‌గా పేరు సంపాదించారు. మంచి నటన, సున్నితమైన పాత్రలతో ప్రేక్షకులను మెప్పించిన ఆమెను అభిమానులు 'నేచురల్ బ్యూటీ'గా అభిమానిస్తారు.లాంటి సాయి పల్లవి తాజాగా బికినీలో కనిపించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలు ఆమె తన చెల్లెలు పూజా కన్నన్‌తో కలిసి విదేశాల్లో వెకేషన్ ఎంజాయ్ చేస్తున్నప్పుడు తీసినవని తెలుస్తోంది. బీచ్‌లో జలక్రీడల్లో పాల్గొన్న సాయిపల్లవి బికినీలో కనిపించడం నెటిజన్లను ఆశ్చర్యానికి గురిచేసింది. ఎప్పుడూ సంప్రదాయ లుక్‌లో కనిపించే సాయిపల్లవి ఇలా బోల్డ్‌గా కనిపించడం కొంతమందిని షాక్‌కు గురిచేసింది. "సాయి పల్లవి బికినీలోనా? నమ్మలేక పోతున్నాం!", "ఇదేంటి.. ఇంతవరకు పద్ధతిగా కనిపించిన పల్లవి ఇలా మారిపోతుందని ఊహించలేదు" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే మరోవైపు కొంతమంది మాత్రం సాయి పల్లవికి మద్దతుగా నిలుస్తున్నారు.ఇది ఆమె వ్యక్తిగత జీవితం. వెకేషన్‌లో తనకు నచ్చినట్లు డ్రెస్ వేసుకోవడం తప్పేమీ కాదు అంటూ సపోర్ట్ చేస్తున్నారు. సాయి పల్లవి బాలీవుడ్‌లో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న 'రామాయణ' సినిమాలో సీత పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటిస్తున్నారు. ఈ చిత్రం దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. అయితే తాజాగా ఈ అమ్మడి బికినీ ఫోటోలు వైరల్ కావడం ద్వారా సాయి పల్లవి పర్సనల్ లైఫ్ విషయంలో పెద్ద చర్చ మొదలైంది. ఆమె ఎప్పుడూ పాత్రలకే ప్రాముఖ్యత ఇచ్చిన మంచి నటి. కానీ వెకేషన్‌లో బికినీ వేసుకోవడాన్ని బూతద్దంలో చూడటం అవసరమా? అని కొందరు ప్రశ్నిస్తున్నారు.

# ఎడారిలో మౌనిరాయ్
## అందాల సెగలు



అందాల ముద్దుగుమ్మ మౌనిరాయ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు తన అంద చందాలతో ఎంతో మంది మదిని దోచుకుంది. తాజాగా ఈ బ్యూటీ స్కై బ్లూ కలర్ డ్రెస్‌లో ఎడారిలోతన హాట్ అంట్ క్యూట్ లుక్స్‌తో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. ఆ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.నాగినీ సీరియల్‌తో మంచి ఫేమ్ తెచ్చుకున్న ముద్దుమ్మ మౌనీ రాయ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన అందం, అభినయంతో అందరినీ కట్టిపడేసింది ఈ చిన్నది. దీంతో ఈ బ్యూటీ విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది.నాగినీ సీరియల్‌తో మంచి ఫేమ్ తెచ్చుకున్న ముద్దుమ్మ మౌనీ రాయ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన అందం, అభినయంతో అందరినీ కట్టిపడేసింది ఈ చిన్నది. దీంతో ఈ బ్యూటీ విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది.బుల్లితెపై తెచ్చుకున్న క్రేజ్‌తో వెండితెరపైకి అడుగు పెట్టి అక్కడ కూడా తన నటనతో సత్తా చాటింది. మౌనీ రాయ్ బ్రహ్మాస్త్రం మూవీలో కీలక పాత్రలో నటించడమే కాకుండా కేజీఎఫ్‌లో స్పెషల్ సాంగ్ చేసి అలరించిన విషయం తెలిసిందే.బుల్లితెపై తెచ్చుకున్న క్రేజ్‌తో వెండితెరపైకి అడుగు పెట్టి అక్కడ కూడా తన నటనతో సత్తా చాటింది. మౌనీ రాయ్ బ్రహ్మాస్త్రం మూవీలో కీలక పాత్రలో నటించడమే కాకుండా కేజీఎఫ్‌లో స్పెషల్ సాంగ్ చేసి అలరించిన విషయం తెలిసిందే.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా ఏడారిలో ఎంజాయ్ చేస్తున్న ఫొటోస్ షేర్ చేసింది. ఈ బ్యూటీ దుబాయ్ వ్యాపార వేత్తను ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా ఏడారిలో ఎంజాయ్ చేస్తున్న ఫొటోస్ షేర్ చేసింది. ఈ బ్యూటీ దుబాయ్ వ్యాపార వేత్తను ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే.అయితే ఈ మధ్య ఈ అమ్మడు తన భర్తతో మనస్పర్థలు వచ్చాయంటూ అనేక వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో ఈ చిన్నది దుబాయ్ లో కనిపించడం అందిరికి షాకింగ్ న్యూస్ అనే చెప్పాలి.అయితే ఈ మధ్య ఈ అమ్మడు తన భర్తతో మనస్పర్థలు వచ్చాయంటూ అనేక వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో ఈ చిన్నది దుబాయ్ లో కనిపించడం అందిరికి షాకింగ్ న్యూస్ అనే చెప్పాలి.తాజాగా మౌనీరాయ్ షేర్ చేసిన ఫొటోల్లో, ఈ బ్యూటీ బ్లూకలర్ డ్రెస్‌లో అదరిపోయే లుక్‌లో దర్శనం ఇచ్చింది. ఈ ఫొటోస్ షేర్ చేస్తూ..లోకేషన్ టూ డే అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయితాజాగా మౌనీరాయ్ షేర్ చేసిన ఫొటోల్లో, ఈ బ్యూటీ బ్లూకలర్ డ్రెస్‌లో అదరిపోయే లుక్‌లో దర్శనం ఇచ్చింది. ఈ ఫొటోస్ షేర్ చేస్తూ..లోకేషన్ టూ డే అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి

# ఒక్కో సినిమాకు రూ.25 కోట్లు




మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ ఇప్పుడు ఫుల్ జోష్ మీదున్నారు. బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంటూ కుర్ర హీరోలకు గట్టిపోటినిస్తున్నారు. తాజాగా ఆయనకు కేంద్ర ప్రభుత్వం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును ప్రకటించింది. సెప్టెంబర్ 23న న్యూఢిల్లీలో జరిగే 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో ఈ అవార్డును ప్రదానం చేయను న్నట్లు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సెప్టెంబర్ 20న ప్రకటించింది. భారతీయ సినిమాకు మోహన్ లాల్ చేసిన అసమాన కృషికి, అలాగే దశాబ్దాలుగా సినిమా ప్రపంచంలో ఆయన చేసిన సేవలకుగానూ ఈ అవార్డు ప్రకటించారు. దీంతో ఆయనకు సినీ, రాజకీయ ప్రముఖులు అభినందనలు తెలుపుతున్నారు.యూత్?కు తెగ నచ్చేస్తో న్న బిగ్?బాస్ కంటెస్టెంట్. .తాజాగా మోహన్ లాల్ పర్సనల్ లైఫ్ గురించి తెలుసుకోవడానికి జనాలు తెగ ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం మోహన్ లాల్ ఒక్కో సినిమాకు రూ.25 కోట్లు పారితోషికం తీసుకుంటున్నారు. అలాగే నివేదికల ప్రకారం ఆయన ఆస్తులు రూ.427.5 కోట్ల వరకు ఉంటుంది. అలాగే ఆయన రెస్టారెంట్ బిజినెస్ లో రాణిస్తున్నారు. చెన్నై, కొచ్చిలోని ఓ ఆసుపత్రి, సినిమా థియేటర్ వంటి అనేక వాటిలో పెట్టుబడులు పెట్టారు. కొచ్చిలో 9,000 చదరపు అడుగుల విలాసవంతమైన డ్యూప్లెక్స్ అపార్ట్‌మెంట్ కలిగి ఉన్నారు. మోహన్ లాల్ వద్ద రాయిస్ ఫాంటమ్, మెర్సిడెస్ బెంజ్ , పోర్స్చే కయెన్, వంటి లగ్జరీ కార్లు ఉన్నాయి.1960 మే 21న జన్మించిన మోహన్ లాల్ 1978లో 'తిరనోత్తం' చిత్రంతో తన కెరీర్‌ను ప్రారంభించారు. 360కి పైగా చిత్రాలతో, ఆయన 'కిరీడం', 'భారతం', 'వానప్రస్థం', 'పులిమురుగన్', 'దృశ్యం' సిరీస్ వంటి క్లాసిక్‌లను అందించారు. ఆయన ఐదు జాతీయ ప్రదానం చేయను న్నట్లు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సెప్టెంబర్ 20న ప్రకటించింది. భారతీయ సినిమాకు మోహన్ లాల్ చేసిన అసమాన కృషికి, అలాగే దశాబ్దాలుగా సినిమా ప్రపంచంలో ఆయన ప్రకటించారు.ప్రదానం చేయను న్నట్లు ల సెప్టెంబర్ 20న ప్రకటించింది. భారతీయ సినిమాకు మోహన్ లాల్ చేసిన అసమాన కృషికి, అలాగే దశాబ్దాలుగా సినిమా ప్రపంచంలో ఆయన ప్రకటించారు.చలనచిత్ర అవార్డులు, పద్మశ్రీ, పద్మభూషణ్‌లను అందుకు న్నారు.మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్‌ను కేంద్ర ప్రభుత్వం దాదాసాహేబ్ ఫాల్కే అవార్డు కు ఎంపిక చేయడం పట్ల చిత్రపరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టాలీవుడ్ నుంచి ప్రథమంగా మెగాస్టార్ చిరంజీవి మోహన్‌లాల్‌ను సోషల్ మీడియా ద్వారా అభినందించారు.'డియర్ లాలెట్టన్. ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు లభించినందుకు హృదయపూర్వక అభినం దనలు. మీ అద్భుతమైన ప్రయాణం, ఐకానిక్ పెర్ఫార్మెన్స్, భారతీయ సినిమాను సుసంపన్నం చేశాయి. నిజంగా ఇది మీ ప్రతిభకు తగిన గుర్తింపు' అని చిరంజీవి పేర్కొన్నారు.ఆపై జూనియర్ ఎన్టీఆర్ సైతం స్పందిస్తూ.. లెజెండరీ నటుడు మోహన్లాల్ గారికి ప్రతిష్టా త్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు లభించిన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు. భారతీయ సినీ ప్రపంచానికి నిజమైన ఐకాన్ అయిన ఆయన ఈ గౌరవానికి పూర్తి స్థాయిలో అర్హులు అంటూ శుభాకాంక్షలు తెలిపారు.

# మనీశ్ ఎలిమినేషన్‌కు కారణాలివే




బిగ్‌బాస్ తెలుగు సీజన్ 9 రసవత్తరంగా సాగుతోంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో అప్పుడే రెండు వారాలు పూర్తి చేసుకుంది. అప్పుడే ఇద్దర కంటెస్టెంట్స్ ఎలిమినేట్ అయ్యి బయటకు వెళ్లిపోయారు. మొదటి వారంలో శ్రేష్టి వర్మ ఎలిమినేట్ కాగా, రెండో వారంలో కామనర్ మర్యాద మనీశ్ హౌస్ నుంచి బయటకు వచ్చాడు. సామాన్యుడిగా హౌస్‌లోకి అడుగుపెట్టిన మనీష్ మొదటి వారంలో బాగానే ఆడాడు. అయితే హౌజ్‌లో ప్రతి దానిపై ఓవర్‌గా థింక్ చేయడం మనీశ్ కు మైనస్ అయ్యింది. చిన్న విషయమైన వంద కోణాల్లో చూడటం మనీశ్ కు బాగా నెగెటివ్ స్టెంట్ గా ఉన్న భరణితో మనీశ్ వ్యవహరించిన తీరు ఆడియెన్స్ కు ఏ మాత్రం నచ్చలేదు. పైగా నామినేషన్స్ లో పని గట్టుకుని మరీ టెనెంట్స్ ను నామినేట్ చేశాడు. ఈ కారణాలే మనీష్ మర్యాద ఎలిమినేషన్‌కు దారి తీసిందని పలువురు రివ్యూవర్స్ భావిస్తున్నారు . రెండో వారం నామినేషన్స్‌లో మర్యాద మనీష్‌తో పాటు, సుమన్‌శెట్టి, ప్రియ, డిమోన్ పవన్, హరిత హరీశ్, ఫ్లోరా షైనీ, భరణిలు ఉన్నారు. చివరికి ఫ్లోరా, మనీష్‌ల మధ్య గట్టి పోటీ నెలకొంది. చివరకు ప్రేక్షకులను నుంచి అత్యధిక ఓట్లు పొందిన ఫ్లోరా సేఫ్ అయింది. మనీశ్ బయటకు వచ్చేశాడు.బిగ్ బాస్ సీజన్ ప్రారంభంలో తాను స్టార్టఫ్ ఫౌండర్ అని చెప్పాడు మర్యాద మనీశ్. అంటే తనకు భారీగానే జీతం వస్తుందన్నమాట. మరి లక్షల సంపాదన ఉన్న మనీష్ మర్యాద బిగ్ బాస్ తెలుగు 9 సీజన్ ద్వారా ఎంత సంపాదిం చాడనేది ఆసక్తికరంగా మారింది. అగ్ని పరీక్ష కాంటెస్ట్ ను విజయవంతంగా అధిగమించి బిగ్ బాస్ కు వచ్చిన మనీశ్ వారానికి రూ. 60 నుంచి 70 వేల వరకు రెమ్యునరేషన్ అందుకున్నట్లు సమాచారం. అంటే, ఈ లెక్కన రెండు వారాలు ఉన్న మనీష్ మర్యాద బిగ్ బాస్ 9 తెలుగు ద్వారా రూ. లక్షా 40 నుంచి లక్షా 50 వేల వరకు సంపాదించడని తెలుస్తోంది. కాగా గతం లో ఎన్టీఆర్ హోస్ట్ గా వ్యవహరించిన 'ఎవరు మీలో కోటీశ్వరుడు' షో లో కూడా ఒక కంటెస్టెంట్ గా పాల్గొన్నాడు మనీశ్. ఇప్పుడు బిగ్ బాస్ షోలోనూ సందడి చేసి బయటకు వచ్చాడు.

# గౌరవం కోసం పోరాటం



తమిళ అగ్ర నటుడు ధనుష్ స్వీయ దర్శకత్వంలో హీరోగా నటించిన విభిన్న కథాచిత్రం 'ఇడ్లీ కడై'. ఈ సినిమా 'ఇడ్లీ కొట్టు' పేరుతో అక్టోబర్ 1న తెలుగులో విడుదల కానుంది. నిత్యామీనన్ కథానాయిక. డాన్ పిక్చర్స్, వండర్‌బార్ ఫిల్మ్ పతాకాలపై ఆకాశ్ భాస్కరన్ ఈ చిత్రాన్ని అందిస్తున్నారు. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు.'గ్రైండర్ ఆసక్తికరంగా ట్రైలర్ సాగింది. సంప్రదాయ ఇడ్లీకొట్టు నేపథ్యంలో ఈ కథ నడుస్తుందని ట్రైలర్ చెబుతున్నది. బడా వ్యాపారస్థుల కారణంగా తన ఇడ్లీకొట్టు మనుగడకే ముప్పు వాటిల్లినప్పుడు ఆ సవాళ్లను హీరో ఎలా ఎదుర్కొన్నాడు? తన గౌరవాన్ని నిలబెట్టుకునేందుకు హీరో చేసే పోరాటమేంటి? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ సినిమా కథ అని తెలుస్తున్నది.ట్రైలర్‌లో ధనుష్, రాజ్‌కిరణ్ తండ్రికొడుకులుగా కనిపించారు. అరుళ్‌విజయ్ ప్రతినాయకుడిగా అలరించారు. నిత్యామీనన్ పాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ధనుష్, నిత్యాల కెమిస్ట్రీ కూడా బావుంది.కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: కిరణ్ కౌశిక్, సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794